
నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం 28 మార్చి 2023



మతోన్మాద పాలన సాగిస్తున్న మోడీ







- ఎన్నికల హామీలను నెరవేర్చలేదు
- అప్రజాస్వామికపాలనపై అవగాహన కోసమే యాత్ర
- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు విజ్జు కృష్ణన్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

దేశంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్, మతోన్మాద పాలన సాగిస్తోందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు విజ్జు కృష్ణన్ అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర సోమవారం సి ద్దిపేటకు చేరుకున్న సందర్భం గా జరిగిన సభలో ఆయన పా ల్గొని మాట్లాడారు. 2014 ఎన్ని కల ముందు మోడీ ఇచ్చిన హా మీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చ లేదని, హామీలు విస్మరించడం లో బీజేపీ ముందుందని అన్నారు. రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఇంతవరకు ఎన్ని ఉద్యోగాలు ఇ చ్చిందో తెలపాలన్నారు. పేద లకు రైతులకు మేలు చేస్తానని చెప్పి సామాన్యుడికి అందుబా టులో లేకుండా విపరీతమైన ధరలను పెంచి కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తోందని విమర్శించారు. వ్యతిరేకంగా కిసాన్ మార్చ్ నిర్వహించి మూడు నల్ల చట్టాలను 380 రోజుల ఐక్య ఉద్యమాలతో తిప్పికొట్టిన ఘనత రైతులకు దక్కుతుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ చట్టాలను కూడా వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలు చేసి తిప్పి కొట్టామని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ ఎజెండాని బీజేపీ ఎజెండా పెట్టుకొని దేశంలో మతోన్మాద గొడవలకు తెరలేపడానికి బీజేపీ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఎన్నికలలో అధికారంలోకి రావడానికి సీపీఎం యాత్రలు చేపట్టడం లేదని, ప్రజా సమస్యల కోసమే చైతన్య యాత్రలు జరుగుతున్నాయని అన్నారు. ఈ నెల 23న ఆదిలాబాద్ నుంచి ప్రారంభమైన జన చైతన్య యాత్ర పలు జిల్లాలో పర్యటించి సిద్దిపేటకు చేరుకుందని గుర్తు చేశారు. ఆయా జిల్లాల్లో పర్యటించే సందర్భంలో అక్కడ ఉన్న బిజెపి ఎంపీలు ఇంతవరకు వరగబెట్టింది ఏమీ లేదని, ప్రజల్లో సమస్యలు అట్లాగే ఉన్నాయని అన్నారు. భవిష్యత్తులో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని, ఏప్రిల్ 5వ తేదీన కార్మిక కర్షక సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో మహా ర్యాలీని నిర్వహిస్తున్నామని తెలిపారు. సిద్దిపేటలో జరిగిన జనచైతన్య యాత్రకు సిపిఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మణ్, శంకర్, జనార్ధన్, రెవల్యూషనరీ పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మన్నె కుమార్ సంఘీభావం తెలిపారు.



ఆకట్టుకున్న కళా ప్రదర్శన

సీపీఎం జన చైతన్య యాత్రలో భాగంగా ప్రజానాట్యమండలి కళాకారులు మోడీ పాలన ప్రజా వ్యతిరేక విధానాలను నృత్య రూపంలో ప్రదర్శించారు. కళాకారులు చేస్తున్న నృత్య రూపక ప్రదర్శనను ఎంతో మంది ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వీరయ్య, జన చైతన్య యాత్ర సభ్యులు ఆశయ్య, స్కైలాబ్ బాబు, జగదీష్ ,బాలకృష్ణ, జయలక్ష్మి, సిద్దిపేట సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు యాదవ రెడ్డి, కళావతి, గోపాలస్వామి, శశిధర్, రవీందర్ ,అరవింద్ జన చైతన్య యాత్ర రూట్ ఇన్చార్జి వెంకటేష్, వెంకట్ ,శోబన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



జన చైతన్య యాత్రకు ఘనస్వాగతం

నవతెలంగాణ-చేర్యాల : సిద్దిపేట జిల్లా కేంద్రం నుండి చేర్యాల మండల కేంద్రానికి సోమవారం చేరుకున్న సిపిఐ(ఎం) జన చైతన్య యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి జన చైతన్య యాత్ర బృందం నాయకులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు.జన చైతన్య యాత్రకు జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జన చైతన్య యాత్ర బృందంలో ఉన్న నాయకులకు జేఏసీ చైర్మన్, సిపిఐ,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, టిడిపి నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్. వీరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూ పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు. మతోన్మాదాన్ని అవలంబిస్తూ



రాజ్యాంగాన్ని మార్చాలని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని ప్రవేశపెట్టాలని చూస్తుందన్నారు. దేశ సంపదనంతా కార్పొరేటు గుత్తా పెట్టుబడిదారులకు దోచిపెడుతున్న ఈ తరుణంలో కార్మికులు, రైతులు, కూలీలు, మధ్యతరగతి పేద ప్రజలంతా నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై పెద్ద ఎత్తున గలమెత్తి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి కళావతి, రాళ్ల బండి శశిధర్, ఎల్లయ్య, చొప్పరి రవికుమార్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల, మద్దూరు మండలాల కార్యదర్శిలు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, బండకింది అరుణ్ కుమార్, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, పోలోజు శ్రీహరి, రాళ్లబండి భాస్కర్,ఇప్పకాయల శోభ, నర్సిరెడ్డి, ప్రభాకర్, బోయిని, మల్లేశం, ఆముదాల రంజిత్ రెడ్డి, అస్గర్, నూరుబీ, ఎండిపాషా, గొర్రె శ్రీనివాస్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



మాకు అక్కన్నపేట మండలం వద్దు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని పోతారం(జె), మసిరెడ్డి తండా, ధర్మారం, నందారం, కపూర్ నాయక్ తండ గ్రామాలను అక్కన్నపేట మండలం నుంచి తొలగించి హుస్నాబాద్ లో కలపాలని అన్నారు. సోమవారం ఇరు గ్రామ పంచాయతీల సర్పంచ్లందరూ కలిసి ఏకగ్రీవ తీర్మానాన్ని మండల ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్ కు అందించారు.. అక్కన్నపేట మండలం మాకు 20 కిలోమీటర్ల దూరం ఉంటుందని, కనీసం రవాణా సౌకర్యం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు అన్ని అందుబాటులో ఉండే హుస్నాబాద్ మండలం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐదు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు నెంబర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగారెడ్డిపల్లి గ్రామంలో క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిన్నింటి కిష్టారెడ్డి జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు, హాల్ టికెట్ కవర్స్ పంపిణీ చేసినట్లు కవి, రచయిత పిన్నింటి మహేంద్రారెడ్డి తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలని, మంచి క్రమశిక్షణతో మెలిగి లక్ష్యాన్ని చేరుకోలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. పాఠశాలకు లైబ్రరీ పుస్తకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లింగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమతుల పౌష్టికారం ఆరోగ్యానికి మేలు



నవ తెలంగాణ రాయపోల్

అంగన్వాడీ కేంద్రాలలో అందించే సమతుల పౌష్టికారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్లు సబిత, కల్పన అన్నారు. సోమవారం రాయపోల్ మండలంలోని వీర నగర్ గ్రామంలో కిషోర బాలులకు, గర్భిణి, బాలింత మహిళలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీ, బాలింతలు చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించు కోవాలన్నారు. చిన్నారులు అందరూ అంగన్వాడి కేంద్రం సంరక్షణలో ఉండాలన్నారు. గర్భిణీ మహిళలు మామూలు సమయంలో తీసుకునే ఆహారాన్ని గర్భిణీ సమయంలో తీసుకుంటున్నారని దానివల్లనే శిశు మరణాలు పెరుగుతున్నాయన్నారు. గర్భిణీ మహిళలు సమతుల పోషకాహారం తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డ క్షేమంగా ఉంటారని తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వినీత, ఆశ వర్కర్లు లావణ్య, లత, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.


ఉపాధి పనుల రికార్డుల సామాజిక తనిఖీ



నవ తెలంగాణ-దుబ్బాక

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా 13 వ విడత సామాజిక తనిఖీని నిర్వహించారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి డిఆర్ డిఓ పిడి చంద్రమోహన్ రెడ్డి,ఏపీడి కౌసల్యాదేవి హాజరయ్యారు.వర్క్ ఫైల్ లో నిర్వహించాల్సిన రికార్డులు, రిజిస్టర్లు, పనుల ఎంపిక,గ్రామసభ తీర్మానం, సాంకేతిక అంచనా వంటి పలుఅంశాలతో కూడిన రికార్డులను తనిఖీ చేశారు.మస్టర్ల్స్ సరిగా మెయింటైన్స్ చేయడం లేదని, పని చేయకుండానే రికార్డుల్లో చేసినట్లు రాశారని ఇందులో తమకు అనుమానముందని డిఆర్ డిఏ ఏపీడి కౌసల్య దేవి ఆగ్రహం చేశారు.పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శుల పై జరిమానాలతోపాటు షోకాజ్ నోటీసులు వంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.చెరువుల్లో నుంచి తీసుకెళ్తున్న మట్టికి సంబంధించిన వివరాల్ని ట్రిప్ షీట్ లో సరిగా పొందుపరచడం లేదని, ఏపీఓ,ఎంపీడీవోలు శ్రద్ధ వహించాలన్నారు.ఎంపీడీవో భాస్కర శర్మ,ఎంపిఓ నరేందర్ రెడ్డి, ఏపీఓ శ్యాంసుందర్,ఈసీ చంద్రయ్య, ఆయా గ్రామాల సర్పంచ్లు,ఎంపీటీసీలు,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి



నవతెలంగాణ - నిజాంపేట

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఆ గ్రామానికి చెందిన సొడా యాదగిరి (38) ఆదివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతుని భార్య మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కే వెంకటాపూర్ శివారులో చిరుత సంచారం



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కేవెంకటాపూర్ అటవీ ప్రాంత శివారులో చిరుత పులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. సోమవారం కేవెంకటాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి సాయిలు లేగదూడను చిరుత పులి దాడి చేసి చంపేసింది. అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. అక్కడ పులి పాదముద్రలు కల్పించాయన్నారు. అటవీ ప్రాంతం గుట్టపై చిరుత పులి సంచరిస్తున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వికాస్ తెలిపారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా ఎవరు అటవీ ప్రాంతంలో తిరగవద్దని సూచించారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ రాజర్శిషా

నవతెలంగాణ-మెదక్‌రూరల్



ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్శిషా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో అదనపు కలెక్టర్లు ప్రతిమాసింగ్, రమేష్, డీఆర్‌డీఓ శ్రీనివాస్‌తో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 59 విజ్ఞప్తులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా భూ సమస్యలు, ధరణి , ఆసరా పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్లకు సంబంధించి విజ్ఞప్తులు అధికంగా వచ్చాయి అని తెలిపారు జప్తి శివనూరుకు చెందిన వికలాంగురాలు హారతి త్రిచక్ర సైకిల్ కొరకు అభ్యర్థించగా వెంటనే అందజేయవలసినదిగా జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారిని ఆదేశించారు. పంచాయతీ రాజ్, మునిసిపల్ , విద్య తదితర శాఖలకు సంబంధించి వచ్చిన విజ్ఞప్తులతో పాటు విదేశీ విద్య కొరకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ వచ్చిన వినతులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ పరిష్కరింప దగిన వాటిపై వెంటనే చర్య తీసుకోవాలని తెలిపారు. మిగతా వినతులపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అనంతరం అధికారులతో వివిధ అంశాలపై సమీక్షిస్తూ ఆర్థిక సంవత్సరం గడవు ముగింపుకు మూడు రోజులే ఉన్నందున నిర్దేశించిన లక్ష్యాలను ఛేదించాలని, స్వయం సహాయక సంఘాలకు వెంటనే బ్యాంకు లింకేజి అందేలా చూడాలన్నారు. మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా కేంద్రాలను, కంటి వెలుగు శిబిరాలను సందర్శించి ఎక్కువ సంఖ్యలో వినియోగించుకునేలా పర్యవేక్షించాలని మండల ప్రత్యేకాధికారులకు సూచించారు. అదేవిధంగా ఈ నెలాఖరు వరకు సి.ఎం. ఆర్. రైస్ ఎఫ్.సి.ఐ. కి అందించుటకు గడవు ఉన్నందున ప్రతి రోజు రైస్ మిల్లులను సందర్శించి రోజు 10 వేల టన్నుల సి.ఎం. ఆర్. రైస్ జిల్లానుండి పంపేలా చూడాలని లేకుంటే రబి లో ధాన్యం కేటాయింపబడదని మిల్లర్లకు తెలపాలని అన్నారు. 10 వ తరగతి ప్రత్యేక తరగతులను కూడా రోజు పర్యవేక్షిస్తు నివేదిక అందించాలని అన్నారు. ఏప్రిల్ 3 నుండి జరిగే పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు ఏర్పాటు చేసిన 69 పరీక్ష కేంద్రాలలో ఫర్నీచర్ , మంచి నీటి సదుపాయం, విద్యుత్ వంటి సదుపాయాలు ఉండేలా చూడాలని, ప్రహారి గోడ లేని పాఠశాలలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వీటిపై ఈ నెలాఖరు నాటికి నివేదిక అందించాలని జిల్లా విద్యాశాఖాదికారిని ఆదేశించారు. సమావేశంలో జిల్లా అధికారులు వెంకట శైలేష్, సాయిబాబ, రాధాకిషన్, కేశురాం , జెంలా నాయక్,



విజయలక్ష్మి, ఇందిర, కరుణ , శ్రీనివాస్ రావు, నాగరాజ్, లీడ్ బ్యాంక్ అధికారి వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిపై విశ్వాసం పెరుగుతోంది

నవ తెలంగాణ కొండపాక : ప్రజావాణి కార్యక్రమంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలను విన్నవించుకోని పరిష్కారానికి ప్రజావాణికి వస్తారని, అంతే నమ్మకంగా అర్జీదారుల సమస్యలను వెంటనే పరిష్కస్తే వారికి న్యాయం చేసినవాళ్లం అవుతామని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణి లో భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ల, ఆసరా పింఛన్లు ఇతర మొత్తం కలపి 93 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లక్ష్మి కిరణ్, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ కొండపాక

ఎంపీపీ రాగల సుగుణ అధ్యక్షతన కొండపాక మండల సర్వసభ్య సమావేశం సోమవారం సదాసీదాగా సాగింది. మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న పెండింగ్ పనులను పూర్తి చేసి అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ సుగుణ అన్నారు. ఎండాకాలం ప్రారంభం కావడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వడదెబ్బ తగలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని ఎంపీపీ సూచించారు. ఎంపీటీసీ సభ్యులకు అధికారులు సమాచారం ఇవ్వడం లేదని అభివృద్ధి కార్యక్రమాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకువచ్చారు. సీఎం నియోజకవర్గంలో ఉన్న కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సదుపాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సాయిబాబా కోరారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి సభ ముందు ఉంచారు అంతకుముందు అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ నాయకులు కుకునూరుపల్లి మాజీ ఎంపిటిసి పోల్కంపల్లి యాదగిరి మృతి చెందడంతో సభ్యులందరూ సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవి రవీందర్ ఎంపీడీవో రామిరెడ్డి తాసిల్దార్ రామేశ్వర్ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ రాగల దుర్గయ్య ఎంపీటీసీ లు గురజాడ బాలాజీ ఆ రుట్ల లక్ష్మి కనకయ్య మంచాల అనసూయ కనకరాములు శిరీష నందాల శ్రీనివాస్ సర్పంచులు మహిపాల్ శ్రీనివాస్ విద్యుత్ శాఖ ఏఈ సత్యం వీఆర్ఏఈ తిరుపతిరెడ్డి వ్యవసాయ అధికారి ప్రియదర్శిని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికై మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న దమ్మక్కపల్లి గ్రామ సర్పంచ్ నీల మల్లేశం పంచాయతీ కార్యదర్శి కి మండల సభ అనంతరం అధికారులు సభ్యులు శాలువాతో సత్కరించారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య





నవ తెలంగాణ రాయపోల్

వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని తిమ్మక్ పల్లి గ్రామానికి చెందిన ఇప్ప మల్లేశం(42) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఇతనికి 20 సంవత్సరాల క్రితం వివాహం కాగా భార్యాభర్తలకు కాపురం విషయంలో సఖ్యతలేక 2 సంవత్సరాల తర్వాత విడాకులు తీసుకున్నారు. 6 సంవత్సరాల క్రితం బాలలక్ష్మిని రెండో పెళ్లి చేసుకున్నారు. పెళ్లి అయిన 2 సంవత్సరాల తర్వాత బాలలక్ష్మి గుండెపోటుతో మృతి చెందారు. అనంతరం 8 నెలల క్రితం హైదరాబాద్ కు చెందిన అనితను మూడవ వివా హం చేసుకున్నాడు. కాపురం విషయంలో వీరి మధ్య కూడా తరచూ గొడ వలు జరుగుతుండేది. దీనితో మల్లేశం మద్యానికి బానిసయ్యాడు. మూడు రోజుల క్రితం భార్యాభర్తలు గొడవపడగా అనిత వారి పుట్టిల్లు అయిన హైదరాబాద్‌కు వెళ్ళిపోయింది. ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులందరూ తిని నిద్రించగా, ఉదయం నిద్రలేచి చూసేసరికి మల్లేశం ఇంట్లో లేడు. అదే గ్రామానికి చెందిన ఇప్ప భవాని వ్యవసాయ పొలానికి వెళ్లి చూసేసరికి మల్లేశం చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు. వెళ్లి చూసేసరికి మల్లేశం ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి నర్సవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.

జయరాజును పరామర్శించిన మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు కుటుంబాన్ని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సోమవారం సాయంత్రం పరామర్శించారు. జయరాజు కుమారుడు ప్రశాంత్ రోడ్డు ప్రమాదంలో మరణించిన సమాచారం తెలుసుకున్న మంత్రి సీపీఎం జిల్లా కార్యాలయంలో జయరాజును, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. జరిగిన రోడ్డు ప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రశాంత్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. జయరాజు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ శరత్, డీసీసీబీ వైస్ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, మీడియా ప్రతినిధులు ఉన్నారు.

మున్సిపల్ బడ్జెట్ ఆమోదం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బడ్జెట్ 2023 -24గాను బడ్జెట్ సోమవారం ప్రవేశపెట్టారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అధ్యక్షతన సమావేశ మందిరంలో సమావేశం నిర్వహిం చారు. రూ.240.84 కోట్లతో మిగులు బడ్జెట్ రూ 65.40 లక్షలతో ప్రవేశపెట్టారు. మున్సిపల్ సొంత ఆదాయం రూ.13.52 కోట్లు, వివిధ గ్రాంట్ల ద్వారా ఆదాయం రూ.227.32 కోట్లు వస్తుందని అంచనా వేశారు. కేటాయింపులు గ్రీన్ బడ్జెట్ రూ.1.45 కోట్లు, వన్ బై తడు వంతు బడ్జెట్ కొత్తగా విలీనమైన ప్రాంతంలో మౌలిక సదుపాయాలు అవసరాల కోసం అభివృద్ధి చేసేందుకు రూ.8 కోట్లు కేటాయించారు. ఈ బడ్జెట్ ఏకగ్రీవంగా ఆమోదించారు. సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్, ట్రైనింగ్ అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, అకౌంట్ ఆఫీసర్ రాకేష్, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, మున్సిపల్ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతిచెందిన రైతు కుటుంబాలకు అండగా ప్రభుత్వం



నవతెలంగాణ-గుమ్మడిదల

మృతి చెందిన రైతు కుటుంబాలకు రైతుబీమా ద్వారా ఆర్థిక సాయాన్ని అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని జెడ్పీటీసీ కుమార్ గౌడ్ అన్నారు. వివిధ కారణాలతో మృతి చెందిన పలు గ్రామాల రైతు కుటుంబాలకు రైతుబీమా ద్వారా ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున చెక్కులను సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జెడ్పీటీసీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షుడు పి.సంజీవరెడ్డి, మండల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, దర్గా బిక్షపతి, సుంచూ స్వామి, ఆకుల సత్యనారాయణ, జింక గోపాల్, చిమ్ముల నరెందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాస్ రావు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
మంగళవారం 28 మార్చి 2023



నూతన దేవాలయాలతో ఆధ్యాత్మిక శోభ



నవతెలంగాణ-అమీన్‌పూర్

నూతన దేవాలయాల నిర్మాణాల ద్వారా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని జయలక్ష్మి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు. అనంతరం పిఎస్ఆర్ కాలనీలో వెంకటేశ్వర స్వామి దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారాలు అందించడంతోపాటు పురాతన ఆలయాలను పునర్నిస్తున్నామని తెలిపారు. కట్ట మైసమ్మ దేవాలయాల నిర్మాణానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ఇటీవల పది లక్షల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మెన్ రాములు గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఆందోల్-జోగిపేట మున్సిపల్ కమిషనర్‌గా తిరుపతి



నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్-జోగిపేట పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా సీహెచ్.తిరుపతి సోమవారం ఉద్యోగ బాధ్య తలు స్వీకరించారు. పెద్దపల్లి మున్సిపాల్టీ నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ ఇన్చార్జి కమిషనర్‌గా పనిచేసిన రవిబాబు నుంచి అదనపు బాధ్యతలను తీసివేసి.. మేడ్చల్ జిల్లా మెప్మాగా పీడీ పంపించింది.

పలువురు కౌన్సిలర్ల సన్మానం...

నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తిరుపతిని అందోల్ జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు దుర్గేష్, నాగరాజు, చందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మణ్, నాగరత్నం గౌడ్, వెంకటేశం, సంతోష్‌లు శాలువాతో సన్మానించారు.

స్వచ్ఛతకు భాగస్వాములవ్వాలి..

అందోల్ జోగిపేట మున్సిపల్ ప్రజలు స్వచ్ఛతకు భాగ స్వాములు కావాలని మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, కమిషనర్ తిరుపతిలు అన్నారు. సోమవారం కార్యాలయ ఆవరణలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. చెత్తరహిత పట్టణముగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. పట్టణం లోని అన్ని వార్డులలో స్వచ్ఛ బ్లడ్ కార్యక్రమం నిర్వ హించాలని సూచించారు. ఇంటి నుంచి వెలువడే చెత్త చెత్త చెదార్థం రోడ్డుపై వేయొద్దని, మున్సిపల్ వాహనాలకు అందించాల న్నారు, పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు నిషేధిం చామన్నారు. ప్లాస్టిక్ సంచులకు బదు లు బట్ట సంచులు వాడి కాలుష్య నిర్వాణకు కృషి చేయాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ పులుగు గోపి, ఆఫీస్ సిబ్బందులు బిక్షపతి, విన య్, నారాయణ మహిళా సంఘాల సభ్యులు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

నేటి నుంచి ఒంటి పూట బడులు

నవతెలంగాణ-నారాయణఖేడ్

ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రాల్లో నేటి నుంచి ఒంటి పూట బడులు నిర్వహిస్తామని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సుజాత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అంగన్వాడి కేంద్రాలు పని చేస్తాయన్నారు. అంగన్వాడి కేంద్రం నుంచి లబ్ధిదారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఆయా సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ఆయాలు, టీచర్లు, సమయ భావనపాటిస్తూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన



నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని మేధపల్లి గ్రామంలో ఇటీవలే అకాల వర్షంతో దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి సుకుమార్, సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో మొక్క జొన్న, జొన్న, ధనియం పంటలు దెబ్బతిన్నయని.. ప్రతీ రైతు నష్ట పోయిన పంటను రికార్డు చేసి జిల్లా ఉన్నత అధికారులకు రిపోర్ట్ చేయాలని.. నష్టపోయినా రైతులకు పరిహారం అందే విధంగా చర్యలు తీసుకువోలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట చాకలి హన్మంతు కిష్టయ్య, సంగన్న, బస్వారాజ్ తదితరులు ఉన్నారు.

మైనార్టీ లోన్లకు ఇంటర్వ్యూలు



నవతెలంగాణ-ఝరాసంగం

గత కొన్ని రోజుల క్రితం మైనార్టీ కార్పొరేషన్ కింద దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ఎంపీడీవో కాం ్యాలయంలో సూపరిండెంట్ మారుతి విట్టోబ ఆధ్వర్యంలో బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 2 లక్షల చొప్పున 2 యూనిట్లు (ఇందులో ఒక యూనిట్ మహిళా అభ్యర్థికి, ఒక యూనిట్ హ్యాండీక్యాప్డ్ అభ్యర్థికి) 1 లక్ష చొప్పున 4 యూనిట్లు మండలానికి కేటాయించినట్లు అధికారులు తెలిపారు. మండల పరిధిలోని 10 బ్యాంకుల కింద 286 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా, ఇందులో కేవలం 150 మంది మాత్రమే ఇంటర్వ్యూలకు హాజరైనట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా 10 బ్యాంకుల నుంచి బ్యాంక్ అధికారులు హాజరు కావలసి ఉండగా కేవలం 5 బ్యాంకుల నుండి మాత్రమే హాజరయ్యారు.

కలుషిత నీటితో చేపలు మృత్యువాత



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామ శివారులో గల చెరువులో కలుషిత నీటి కారణంగా సోమవారం చేపలు మృత్యువాత పడ్డాయి. కాగా బీర్ కంపెనీల పరిశ్రమల నుంచి కలుషితమైన రసాయనాలు, వ్యర్థ జలాలు నేరుగా చెరువులోకి వదులుతున్నారు. తద్వారా దానిలోని జలచరజీవులు మృత్యువాత పడుతున్నాయి. ఈ రసాయనాలు కలవడం ద్వారా నీరు రంగు మారి , దుర్వాసన వస్తున్నదని స్థానికులు చెబుతున్నారు. నీటి కాలుష్యానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



దుష్ప్రచారాలు మానుకోండి

నవతెలంగాణ-పుల్కల్

గ్రామానికి చెందిన కొందరు కావాలనే తమపై దుష్ప్రచారాలు చేస్తున్నారని.. వెంటనే ఇలాంటి చర్యలను మానుకోవాలని ఎంపీటీసీ లక్ష్మి వీరారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. తమ సింగూరు గ్రామం రియాప్టేషన్ గ్రామంగా మారడంతో.. గ్రామానికి చెందిన అనేకమంది ఇల్లు కోల్పోయరన్నారు. అయితే అందులో కొందరికీ ఇటీవలే నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రభుత్వం కేటాయించారన్నారు. అందులో తమకు ఒక భవనం వచ్చిందని.. ఆ భవనం ముందు తమ సొంత ఖర్చులతో రేకుల షెడ్డు వేసుకున్నామన్నారు. రేకుల షెడ్డును వేసుకున్నందుకు ఓర్వలేక గ్రామానికి చెందిన కొందరు నాయకులు తమపై తప్పుడు ఆరోపణలు చేయడమే కాకుండా వెంటనే అట్టి రేకులను తొలగిం చాలని వారం రోజుల క్రితం తహసీల్దార్‌కు వినతి పత్రం కూడా అందజేశా రన్నారు. ఇది ఎంతవరకు న్యాయమని వారు వాపోయారు. స్థానిక సర్పంచ్ అధికార పార్టీతో గెలిచి ఎన్నో రకాల పనులు చేయించుకొని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోకి మారారని.. అది కరెక్ట్ కాదు అన్నారు. గ్రామ ప్రథమ పౌరుడు ఇలా ఒకరిపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఒకవేళ తాను అక్రమంగా రేకుల షెడ్డు వేసి డబుల్ బెడ్ రూమ్‌లో కి వెళ్లే ప్రజలకు ఎవరికైనా ఇబ్బంది కలిగిస్తున్నట్టు రుజువు చూపిస్తే వెంటనే తమ షెడ్డును తొలగిస్తామన్నారు.

రంజాన్ మాసం ప్రారంభం



- ముస్లిం సోదరుల పవిత్ర మాసం రంజాన్
- ప్రార్థనలతో కళకళలాడుతున్న మసీదులు
- ప్రత్యేక దుకాణాలతో కళకళలాడుతున్న పట్టణం

నవతెలంగాణ-జహీరాబాద్

ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరిపే రంజాన్ పండుగ ప్రారంభమైంది. ఇస్లామియా క్యాలెండర్‌లోని తొమ్మిదో నెలను పవిత్ర రంజాన్ మాసంగా భావిస్తుంటారు. ఏడాదిలో మిగిలిన నెలలు తన కోసం, తన కుటుంబం కోసం జీవించిన వ్యక్తి.. ఈ ఒక్క నెలలో దేవుడి కోసం జీవించాలనేది ఖురాన్ సారాంశం. ఈ నెలలో విధిగా ఆచరించాల్సిన నియమం ఉపవాసవ్రతం. ఈ ఉపవాసాన్ని పార్శీ భాషలో రోజా అని అంటారు. రంజాన్‌మాసం ప్రారంభమైన నాటి నుండి ముగిసే వరకు ముస్లిం సోదరులు పగటిపూట నిష్టగా రోజా ఉపవాస దీక్షలను పాటిస్తారు.

రోజా ఉపవాస దీక్షలో భాగంగా కేవలం ఆహార పానీయాలను మానేయడం మాత్రమే కాదు.. నిష్ట నియమాలతో కూడుకున్న జీవన విధానం. తెల్లవారుజామున భోజనం చేసిన తర్వాత ఆ రోజంత ఉపవాసం ఉన్న వారు సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత దీక్షను విరమిస్తారు. తెల్లవారుజామున ఆహారం తీసుకోవడాన్ని సహర్ అని.. సాయంత్రం ఉపవాస వ్రత దీక్ష విరమణలో తీసుకునే ఆహారాన్ని ఇఫ్తార్ అని అంటారు. అంటే రంజాన్ నెలలో ప్రతి రోజు సూర్యోదయం పూర్వం నుంచి సూర్యాస్తమయం వరకు సుమారు 13 గంటల పాటు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. ఉపవాస దీక్ష పాటించే వారు అబద్ధం ఆడకుండా పరనిందకు పాల్పడకుండా గడపడంతోపాటు అసాంతం దైవచింతనతో గడుపుతూ ఉంటారు. ఈ ఉప వాస దీక్షల క్ష్యం మనిషిలోదైవభీతి దేవుడి పట్ల భక్తిని పెంపో ందింప చేస్తాయి. ఈ మాసంలో పేదవాడికి ఒకపూట ఆహారం పెడితే నీకు ఆ అల్లాహ్ 1000పూటలు భోజనాన్ని ప్రసాధిస్తాడని పవిత్రగ్రంథం ఖురాన్ చెబుతుంది.

రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారు. సాధారణంగా ముస్లిం సోదరులు ప్రతి రోజు ఐదు సార్లు నమాజ్ చేయడం అందరికి తెలిసిందే. వీటికి తోడు రంజాన్ నెలలో ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారు. రాత్రి సమయంలో ఇషా నమాజ్ తర్వాత అదనంగా ఇరవై రకాత్‌ల తరా వీహ్ నమాజ్ చేస్తారు.

ప్రత్యేక సమాజులు..

ప్రతీయేడు రంజాన్‌మాసం వచ్చిందంటే చాలు ఆ సందడే వేరుగా ఉంటుంది. దుకాణాలు, హోటళ్ల కొనుగోలుదారులతో కళకళలాడిపోవడంతో పాటు భక్తులతో మసీదు కిక్కిరిసిపోతుంటాయి. గత సంవత్సరం కరోనా మహమ్మరి కారణంగా రంజాన్ మాసంలో లాక్‌డౌన్ ఉండ టం తో నిబంధనలకు అనుగుణంగా ఇండ్లలోనే రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కానీ ఈయేడు కరోనా నిబంధనలు లేకపోవడంతో వ్యాపార సముదాయాలు, ప్రార్థనా మందిరాలు కిటకిటలాడుతున్నాయి.

షబ్..ఎ.. ఖదర్

రంజాన్ నెలలోని 27వ తేదీన షబ్..ఎ..ఖదర్ జరుపుతారు. దివ్య ఖురాన్ ఈ రోజునే అవతరించిందని భావించే ముస్లిం సోదరులు ఆ రోజు రాత్రి అంతా జాగరణ చేసి ప్రార్థనలు చేస్తూ గడుపుతారు. ఈ రాత్రి భక్తితో కఠోర దీక్షతో ప్రార్థనలు చేసే వారికి 83 ఏండ్లపాటు ప్రార్థనలు చేసిన ఫలం దక్కుతుందనే నమ్మకం వుంది. ఆ రాత్రి చేసే ప్రార్థనల వల్ల సర్వపాపాలు తొలగిపోతాయని భావిస్తారు.

జకాత్...

రంజాన్ నెలలో మరోక విశేషం అత్యధికంగా దాన ధర్మాలు చేయడం. సంపాదనా పరులైనవారు, సంపన్నులైన వారు రంజాన్ నెలలోజకాత్ ఆచరించాలని ఖురాన్ భోధిస్తోంది. ఆస్తిలోనుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని జకాత్ అని అంటారు. దీని ప్రకారం ప్రతి ధనికుడు సంవత్సరాంతంలో మిగిలిన తన సంపద నుండి రెండున్నర శాతం చొప్పున ధన, వస్తు, కనకాలను ఏవైనను పేదలకు దానంగా యిస్తారు. పేదవారు కూడా అందరితో పాటు పండుగను సంతోషంగా జరుపుకునేందుకు ఈ జకాత్ ఉపయోగపడుతుంది.

ఫిత్రా..

జకాత్‌తో పాటు ఫిత్రా దానానికి రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత వుంది. మూడుపుటల తిండికి ఒంటి నిండా బట్టకు నోచుకుని పేదవారు ఎంతో మంది వున్నారు. ఇలాంటి పేదవారికి పండుగ సందర్భంలో దానం చేయాలని ఇస్లాం మతం బోధిస్తుంది. దీనినే ఫిత్రా అని పిలుస్తారు. ఉపవాసవ్రతాలు విజయవంతంగా ముగింసినందుకు దేవుడి పట్ల కృతజ్ఞతగా పేదలకు ఫిత్రాదానంలో రెండు కిలోల గోధుమలను గానీ ,దానికి సమానమైన ఇతర ఆహార ధాన్యాలను గాని,దానికి సమానమైన ధానాన్ని పంచి పెట్టాలి. ఈ దానం కుటుంబంలోని సభ్యులందరి తరపున పేదలకు అందజేయాలి. దీని వలన సర్వపాపాలు , మారించబడి, పుణ్యం దక్కుతుందనే నమ్మకం వుంది. దైవ ప్రవక్త ఫిత్రాదానాన్ని విధిగా నిర్ణయించడానికి కారణం ఉపవాస వ్రత నియమాన్ని పాటించే సమయంలో హృదయంలో కలిగే చేడు తలంపులు, ఆలోచనలు, నోటీ నుంచి వెలువడే అసత్యాలు, పనికిమాలిన మాటలు వంటి పొరపాట్లు జరుగుతూ ఉంటాయి. ఇలాంటి ఆనాలోచిత పొరపాట్లు అన్నీ ఫిత్రాదానం వల్ల క్షమించబడతాయి అని మొహ్మద్ ప్రవక్త తెలిపారు.

ఖర్జూర్..

ఖర్జూర్ పండ్లలకు రంజాన్ మాసంలో చాలా ప్రాముఖ్యత ఉంది. రంజాన్ మాసంలో ఉపవాస వ్రతంను విరమించేటప్పుడు అంటే ఇఫ్తార్‌ను ముఖ్యంగా ఖార్జూర్ పండ్లతో ఉపవాసాన్ని విరమిస్తారు. ముస్లిం ప్రవక్త సలాల్లాహు అలై సలామ్ మక్కా ఎడారిలలో ఉండేటప్పుడు ఇఫ్తార్ సమయంలో ఎడారిలో ఎక్కువ పండే ఖార్జూర్ పండ్లను ఎక్కువ ఇష్టంగా తినేవారు. దీని వల్ల ఖార్జూర్ పండ్లకు రంజాన్ మాసంలో చాలా ప్రాధాన్యత ఉన్నది. దీని కోసం పట్టణంలో రంజాన్ మాసం సందర్భంగా ప్రత్యేకంగా ఖార్జూర్ పండ్ల దుకాణాలు వెలిశాయి.

నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత శివాజీ మహారాజ్



నవతెలంగాణ-పటాన్‌చెరు

నేటి యువతరానికి స్ఫూర్తి ప్రదాత అయిన చత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప పరిపాలనా దక్షుడని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని భానూర్‌లో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ భారీ విగ్రహాన్ని ఆదివారం రాత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ గొప్ప పోరాటయోధుడుగానే కాకుండా గొప్ప పరిపాలనాదక్షుడుగా పేరు పొందారన్నారు. చరిత్రలో గొప్ప నాయకులుగా కీర్తించబడ్డ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం సంతోషకం మన్నారు. వారి చరిత్రను, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను నేటి తరానికి తెలియజేయడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో శివాజీ విగ్రహాల ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. యువత పెడ దారి పట్టకుండా దేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా కట్టమైసమ్మ నూతన విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో బీరంగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో.. శ్రీ శ్రీ కట్టమైసమ్మ తల్లి నూతన మందిర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం మూడ్రోజులపాటు ఘనంగా సాగింది. కాగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి, వైస్‌చైర్మెన్ నందారం నరసింహగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుంభ సంప్రరక్షణ నిర్వహించి మహా పూర్ణహుతి మరియు నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా బీరంగూడ ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. గుడి నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి, వైస్ చైర్మెన్, నరసింహ గౌడ్ కౌన్సిలర్లు కొల్లూరు మల్లేష్, పట్లోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి, బోయిని బాలమణి



బాలరాజ్, నాయకులు మంజుల చంద్రశేఖర్, మాకం మల్లేష్, రమేష్ గౌడ్, యాదవ రెడ్డి వివిధ కాలనీలవాసులు కట్ట మైసమ్మ అలయ కమిటీ నిర్వాహకులు, బీరంగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఇంద్రేశం ప్రకాష్ ముదిరాజ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు బంటు శివ, గుట్ట మీద సాంబకుమార్, పెద్ద వీరేషం, చిన్న వీరేష్, బంటు ప్రవీణ్, గుట్ట మిది పెంటయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అంజిరెడ్డి సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్



నవతెలంగాణ-రామచంద్రాపురం

బీజేపీ రాష్ట్ర నాయకులు అంజిరెడ్డి పేద ప్రజల కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి చెన్నైలోని ఏషియా వేదిక్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్‌ను అందించారు. ఈ సందర్భంగా సోమవారం అంజిరెడ్డి మరియు ఆయన సతీమణి గోదావరి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలకు విద్యా, వైద్యం, మంచినీరు మరియు ఇతర సేవా కార్యక్రమాలు అందిస్తున్నందుకు గుర్తింపుగా చెన్నైలోని ఏషియా వేదిక్ రీసెర్చ్ యూనివ ర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ మరియు పట్టాను అందించారన్నారు. 2004 సంవత్సరం నుండి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలను ఆదుకునేందుకు ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. రైతులకు పంట నష్టం జరిగినప్పుడు ఆర్థిక సహాయం, ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, చుట్టుపక్క ప్రాంతాలకు చెందిన ప్రజలకు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు మంచినీటి సదుపాయం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. కులాలకు మతాలకు రాజకీయాలకు అతీతంగా ఎవరికి ఏ సహాయం కావాలన్నా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవ చేసేందుకు ముందు ఉంటున్నామన్నారు. అంజిరెడ్డికి డాక్టరేట్ రావడం పట్ల ఆయన అభిమానులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు ఘనంగా సన్మానించారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంజమ్మ అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. అయితే పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పశువుల వెటర్నరీ డాక్టర్, ఆర్అండ్‌బి, ఎక్సైజ్, ఆర్టీసీ అధికారులు ఈ సమావేశానికి డుమ్మా కొట్టడంతో మొక్కుబడిగా ఈ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా మెటల్‌కుంట, కల్ బేమాల్ సర్పంచులు పీటర్ , మహిపాల్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఏఈ సాబేర్ హుస్సేన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ఆయన స్పందిస్తూ.. తాగునీటి సమస్య రాకుండా చూస్తామని.. ఏమైనా ఇబ్బందులు ఉంటే సర్పంచ్లు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కాగా మండలంలోని చాలా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని.. చినుకు పడితే విద్యుత్ సరఫరా నిలిచిపోతున్నదని విద్యుత్ ఏఈపై వైస్ ఎంపీపీ గౌసొద్దిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పంచాయతీ ఏఈ కృష్ణ మాట్లాడుతూ.. ఎన్ఆర్ఈజీఎస్ కింద 42 పనులు జరుగుతున్నాయని.. ఇప్పటివరకు చినిగేపల్లి, రేజింతల్, మరియం పూర్, డప్పూర్‌లో సీడీపీ పనులు ప్రారంభం కాలేదన్నారు. ఐకెపి అధికారులు



ఇప్పటివరకు 30 బస్సు పాసులు ఇచ్చామన్నారు. వడ్డీ లేని రుణాలు 2018 - 19 సంవత్సరానికి 658 డ్వాక్రా సంఘాలకు రూ.21 లక్షల 33 వేలు, 2019 - 2020 సంవత్సరంలో 699 సంఘాలు గాను రూ.1 కోటి 47 లక్షల 3 వేల మంజూరు జరిగిందని ఐకెపి ఏపిఎం కుమార్ సభలో చెప్పారు. ఖలీల్ పూర్ గ్రామంలో చేసిన పనులకు బిల్లుల కోసం ఉప సర్పంచ్ సంతకాలు చేయడం లేదని సర్పంచ్ ఉప్పరి జగదాంబ.. సభలో ఎంపీడీఓ వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు ఆయన స్పందిస్తూ.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సర్పంచులు చంద్రన్న, శ్యామల సంజుయు, మారుతి, జ్ఞానేశ్వర్ పాటిల్, ఎంపీటీసీలు విజయలక్ష్మి, లక్ష్మి, సలీం, వివిధ శాఖల అధికారులు ఏఈ అశ్విని, సాబేర్ హుస్సేన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి ప్రశాంత్‌కు కన్నీటి వీడ్కోలు

- అశ్రునయనాల మధ్య ముగిసిన అంత్యక్రియలు
- పాడే మోసిన సీపీఐ(ఎం) చుక్క రాములు



నవతెలంగాణ-సంగారెడ్డి

సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ కుమారుడు ప్రశాంత్ రోడ్డు ప్రమాదానికి గురై ఆదివారం మృతి చెందిన విషయం విధితమే. కాగా సోమవారం అశ్రునయనాల మధ్య ప్రశాంత్ అంతిమ యాత్ర సాగింది. వివిధ పార్టీల నాయకులు, పలు కంపెనీల కార్మికులు, స్నేహితులు, గ్రామస్తులు ప్రశాంత్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆదివారం ప్రశాంత్ మృతి చెందగా.. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం సోమవారం స్థానిక కేవలం కిషన్ భవన్‌లో అతని పార్థివదేహాన్ని ఉంచారు. కేవల్ కిషన్ భవన్ నుంచి స్థానిక ఐబి వెనుక ఉన్న స్మశాన వాటిక వరకు అంతిమయాత్ర సాగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులతో పాటు వివిధ కంపెనీల కార్మికులు, గ్రామస్తులు, స్నేహితులు



వివిధ రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు ప్రశాంత్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ప్రశాంత్ అమర్ రహే.. జోహార్లు ప్రశాంత్ అంటూ స్నేహితులు, పార్టీ కార్యకర్తలు నినాదాలు చేస్తూ నడిచారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములుతో పాటు ఇతర నాయకులు పాడె మోశారు. ఈ సందర్భంగా చుక్క రాములు, డిజి నరసింహారావులు మాట్లాడుతూ.. ప్రశాంత్ చిన్న వయసులో, భవిష్యత్తు ఉన్న యువకుడు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమైన విషయమన్నారు. ఆయన ఆకస్మిక మరణం ఆయన కుటుంబానికే కాక తమ్ముల్ని సైతం దుఃఖ సాగరంలో ముంచిందన్నారు. జయరాజ్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్ర నాయకులు బురి ప్రసాద్, జంగారెడ్డి, మల్లికార్జున్, అడివయ్య, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లేశం, రాజయ్య, రామ్ చందర్, మాణిక్యం, సాయిలు, నరసింహారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు, సానుభూతిపరులు, నాయకులు అంతిమ యాత్రలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

ఉత్తమ గ్రామ పంచాయతీలుగా చిట్కుల్, కర్దనూర్

నవతెలంగాణ-పటాన్‌చెరు

జాతీయ దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారంలో చిట్కుల్, కర్దనూర్ ఉత్తమ గ్రామ గ్రామ పంచాయతీలుగా నిలిచాయి. దీంతో సోమవారం జిల్లా కేంద్రంలో మంత్రి హరీశ్‌రావు, జిల్లా కలెక్టర్ శరత్‌ల చేతుల మీదుగా ఆయా గ్రామాల పాలకవర్గ సభ్యు లు పురస్కారాన్ని అందుకున్నారు. కాగా గ్రామస్తులు, పాలకవర్గం భాగస్వామ్యంతోనే ఇది సాధ్యమైందని చిట్కుల్ సర్పంచ్ మధు ముదిరాజ్, కర్దనూర్ సర్పంచ్ ఎర్ర భాగ్యలక్ష్మి సత్యనారాయణ, ఉప సర్పంచ్ వడ్డే కుమార్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆశయాల మేరకు గ్రామ పంచాయతీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో, సూచనలతో అన్ని రకాలుగా మరింత అభివృద్ధి చేస్తామన్నారు. డీపీఓ సురేష్ మోహన్, జిల్లా అధికారులు, ఎంపీపీ సుష్మ శ్రీ వేణు గోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో బన్సి లాల్, ఎంపీఓ హరిప్రసాద్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీ నీలిమ, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, పాలకవర్గాలు పాల్గొన్నారు.



ప్రిన్సిపల్ ప్రవీణ ఇమాన్యుయేల్‌కు కన్నీటి వీడ్కోలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని అల్లిపూర్‌లో గల ఎంఆర్‌హెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ ఇమాన్యుయేల్ అంత్యక్రియలు అల్లిపూర్‌లోని మెథడిస్ట్ స్మశాన వాటికలో సోమవారం జరిగాయి. ప్రవీణ ఇమ్మానుయేల్ మృతదేహానికి ఎమ్మెల్యే మాణిక్‌రావు, రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్ నివాళులర్పించారు. ఆదివారం రాత్రి శాసనసభ్యులు మాణిక్‌రావు ప్రిన్సిపల్ మృతదేహం పై పుష్పగుచ్ఛాలు ఉంచి ప్రగాఢ సానుభూతిని తెలియజేయగా మైనార్టీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్ సోమవారం అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. పూర్వ విద్యార్థులు విద్యార్థినిలు కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో మెథడిస్ట్ ప్రాంగణ మంతా శోకసంద్రంగా మారింది. విద్యార్థులు ప్రవీణ ఇమ్మానుయేల్ మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యమయ్యారు . అంత్యక్రియల్లో టీపీసీసీ నాయకులు వై నరోత్తం, మాజీ ఎంపీపీ చిరంజీవి, వివిధ పార్టీల నాయకులు, జయరాజ్ ,అనంత నవీన్ కుమార్, బాబి, బిజీ సందీప్, బాల్రెడ్డి, ప్రభువు గౌడ్ విద్యావేత్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సారథ్యంలో రహదారుల అభివృద్ధి

నవతెలంగాణ-గుమ్మడిదల

ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో గ్రామాల రహదారులన్నింటిని అభివృద్ధి చేస్తున్నట్టు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గుమ్మడిదల, కానుకుంట డబుల్ రోడ్ నిర్మాణానికి సోమవారం మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎన్నో ప్రభుత్వాలు ఉన్నప్పటికీ డబల్ రోడ్డు వేయడంలో విఫలమయ్యారన్నారు. నేడు సీఎం కేసీఆర్ చొరవతో ఈ రోడ్డు పడుతున్నదన్నారు. కాగా వెంటనే రెండువైపుల నుంచి రహదారి పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి కుమార్ గౌడ్, సర్పంచ్‌లు చిమ్ముల నర్సింహా రెడ్డి, అభిశెట్టి



రాజశేఖర్, ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ వెంకటేశం గౌడ్, సిహెచ్ దేవేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పలు బాధిత కుటుంబాలను జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. శివంపేట మండల పరిధిలోని పోతుల గూడ గ్రామానికి చెందిన లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఎరుకల నరసయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. సికింద్లాపూర్ గ్రామానికి చెందిన మంచు నరసయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో సికింద్రాపూర్ సర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి. ఉప సర్పంచ్ నర్సింలు. గుండ్లపల్లి సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘ భవనానికి భూమి పూజ



నవతెలంగాణ -పాపన్నపేట

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత సన్నిధిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న భవనానికి సోమవారం భూమి పూజ చేశారు. రాష్ట్ర ముదిరాజ్ సంగం మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో రెండు కోట్ల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించ తల పెట్టినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు సాయిబాబా, అల్లుడు కృష్ణ, బోయిని కుటుంబరావు తదితరులు ఉన్నారు.

ప్రిన్సిపాల్, వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

- విద్యార్థి కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- ఎస్ఎఫ్ఐ డిమాండ్
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-మెదక్ టౌన్

తూప్రాన్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలికల హాస్టల్ లో ప్రిన్సిపాల్, వార్డెన్, ఇద్దరు టీచర్ల నిర్లక్ష్యం వల్లే ఎనిమిదో తరగతి విద్యార్థిని చనిపోయిందని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. ఎస్ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షులు జగన్‌లు మెదక్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ విషయమై ప్రవీణ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే హాస్టల్‌లలో పౌష్టికాహారం అందక పోవడం వల్లనే చాలా మంది విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. 15 మంది విద్యార్థులు హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నారని మండిపడ్డారు. కుళ్ళిపోయిన కూరగాయలు వండి పెడుతూ మెనూ పాటించకపోవడం బాధ్యత రహితంగా వ్యవహరించడం వల్లనే ఓ విద్యార్థిని మృతి చెందడం జరిగిందఅన్నారు. మృతి విషయం తెలుసుకుందామని వెళ్తే ఎస్ఎఫ్ఐ నాయకులపైకి దుసురుగా మాట్లాడుతూ ఏమి చేసుకుంటారో చేసుకోండన్నారని వారు పేర్కొన్నారు. అక్కడ ఉన్న టీచర్లు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారన్నారు. హాస్టల్లో కిటికీలకు జాలీలు లేకుండా పోయాయని అవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో రెగ్యులర్ ఏఎన్ఎం లేకుండా వ్యవహరిస్తున్నారని, టాబ్లెట్లతో సరిపెడుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. సౌజన్య అనే అమ్మాయి జ్వరంతో ఉంటే కనీసం ఆసుపత్రికి కూడా తీసుకెళ్లలేదన్నారు. విద్యార్థికి జ్వరం తీవ్రత పెరిగి కింద పడిపోవడం చూసి తల్లిదండ్రులకు సమాచారమిచ్చారన్నారు. తల్లిదండ్రులు పలు హాస్పిటల్లో చూపించినప్పటికీ ఫలితం లేకపోయిందని, దాదాపు నాలుగు లక్షలు ఖర్చు పెట్టినప్పటికీ విద్యార్థిని మృతి చెందడం జరిగిందన్నారు. వార్డెన్ నిర్లక్ష్యం వల్లే అమ్మాయి చనిపోయిందన్నారు. హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయకపోవడం వల్లనే విద్యార్థులకు జ్వరాలు వస్తున్నాయని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తురని వారు ఆరోపించారున. విద్యార్థి చావుకు కారణమైన ప్రిన్సిపాల్, వార్డెన్‌లను విధుల నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేశారు. అలాగే చనిపోయిన విద్యార్థి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల హాస్టల్ ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.



మహిళలందరినీ ఆరోగ్యంగా ఉంచాలి



నవతెలంగాణ-టేక్మాల్

మహిళలందరినీ ఆరోగ్యంగా ఉంచడం మనందరి బాధ్యత అని ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి అన్నారు. సాలోజి పల్లి సెక్టార్ ఆవరణంలో ఏర్పాటు చేసిన, పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ హర్ష బేగం హాజరై తిలకించారు. అనంతరం సూపర్వైజర్ భారతి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణాత్మక వార్డులో భాగంగా, రాష్ట్ర మహిళలు ఆరోగ్యంగా ఉండడం కోసం కేసీఆర్ ప్రత్యేక పథకాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలు రక్తలేమితో బాధపడుతూ ప్రసవ సమయంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆమె మాట్లాడారు. రోజు తీసుకునే ఆహారంతో పాటు ఉడకపెట్టిన గుడ్లు ఆకు కూరగాయలు, బెల్లం పప్పుతో పాటు చేపలు మాంసమృత్తులు ఉత్పత్తి చేసే ఆహార పదార్థాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అంగన్వాడీ సెంటర్లలో, పేర్లు నమోదు చేసుకుని, పౌష్టికాహారంతో పాటు గుడ్లు, పాలు పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్ తిరుమల ఉన్నారు.


పీఏసీఎస్ కార్యాలయంలో వార్షిక మహాసభ



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం పిఎసిఎస్ చైర్మన్ అనంత రెడ్డి అధ్యక్షతన వార్షిక మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాజనసభలో 2022-23 సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ, వ్యయాలను సంఘ సీఈఓ సిద్ధయ్య చదివి వినిపించారు ఈ సందర్భంగా అనంత రెడ్డి మాట్లాడారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు ఎరువులు విత్తనాలకు కొదవ లేకుండా అందుబాటులో ఉంచామన్నారు. రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. రైతుల ఖాతాలో వారం రోజుల్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు వివిధ రకాల సేవ చేస్తూ మార్కెటింగ్ చేస్తూ లాభాలను కూడా ఆర్జిస్తున్నామన్నారు. వీటి ద్వారా మండల కేంద్రంలో దుకాణ సముదాయాన్ని అదనంగా సహకార సంఘం భవనాన్ని రామయ్య పల్లె మధ్యల గోదాములను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాసాయిపేట మండలం కేంద్రంలో గోదాంలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సంవత్సర కాలంలో జరిగిన ఆదాయ వ్యయం చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మురళి డైరెక్టర్లు కృష్ణ గౌడ్ రామచందర్ పోతిరెడ్డి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రేగోడులో సీసీ రోడ్లు ప్రారంభం



నవ తెలంగాణ-రేగోడు

మండల కేంద్రమైన రేగోడులో గాంధీ చౌక్ నుంచి గ్రామపంచాయతీ వరకు 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా సోమవారం బీఆర్ఎస్ మండల నాయకులు సీసీ రోడ్లు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని వారన్నారు. సర్పంచ్ నర్సింలు, ఎంపిటిసి గొల్ల నర్సింలు, బిఆర్ఎస్ రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు









నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవులు రాజిరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఆవుల రాజిరెడ్డి అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ నాయకులు, ఆయన అభిమానుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి అభిమానులు భారీగా తరలివచ్చి రాజిరెడ్డిని శాలువాలతో సన్మానం చేసి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు బారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ తన ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గంపై కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు కృషి చేస్తానన్నారు. తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులకు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రావు. సుదర్శన్ గౌడ్. మణిదీప్. హకీమ్. రామ గౌడ్. వసీంఉన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ సీనియర్ నాయకుడు నంబూద్రి గుప్తా ఆధ్వర్యంలో 52వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రజల మధ్య ఉంటూ ప్రజల బాగోగులు తెలుసుకుంటూ ప్రజానాయకుడిగా గుర్తింపు పొందిన ఆవుల రాజిరెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవ చేసి రాష్ట్రంలో దేశంలో మంచి నాయకునిగా ఎదగాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. నిరుపేదలకు ఆపదలో ఉన్నవారికి ఇండ్లు లేని వారికి అప్పన్న హస్తంగా ఉండి తనకు తోసింది సాయంగా చేస్తూ ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. ఈ జనహృదయ నాయకుడిని రానున్న ఎన్నికల్లో గెలిపించుకొని ఈయన సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కృష్ణ గౌడ్ శంకర్ గౌడ్ దుర్గా గౌడ్ కర్రె మైసయ్య గోగుల కిష్టయ్య కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

భగవత్ కార్యక్రమంలో పాల్గొనడం మహాభాగ్యం

- ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

దైవ కార్యక్రమంలో పాల్గొనడం నూతన రథం ఆవిష్కరణ చేయడం మహాభాగ్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేటలోని రామాలయంలో నూతన రథం ఆవిష్కరణ, పూజా కార్యక్రమం, వేద బ్రాహ్మణోత్తములచే ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద శంకరంపేట పట్టణానికి చెందిన కీర్తిశేషులు ఆచారి శేషాచారి విజయలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు రామచంద్రాచారి వేణుగోపాలచారి ఆసూరి మురళి పంతులు కుటుంబం రూ.15 లక్షలతో నూతనంగా తయారు చేయించిన రథాన్ని ఆలయానికి అందజేయడం అభినందనీయమన్నారు. ఈ ఆలయ పునర్నిర్మాణంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆలయ నిర్మాణ నమూనాను దేవాదాయ శాఖ పంపిస్తే ఆలయానికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని అన్నారు. దైవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలన్నారు. దైవచింతన మానసిక ప్రశాంతతకు ఎంతో తోడ్పడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పురాతన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో స్వామివారి సేవ కైంకర్యార్థం స్వామివారికి రథాన్ని సమర్పించడం జరిగింది. రథప్రతిష్ట మహోత్సవంలో భాగంగా వేద పండితులచే గణపతి పూజ నవగ్రహ వాస్తు ఆవాహన, సర్వతోభద్ర మండల పూజ శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి మూలమూర్తి పూజ, విశేష హోమములు, రథంపై దేవతల ఆవాహనం, వ్రత ప్రతిష్ట హోమ కార్యక్రమం, రథానికి మహాబలిహరణం, దుబ్బులి పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు ఆలయ ధర్మకర్త మండలి అధ్యక్షులు కనకరాజు సర్పంచ్ పలువుల సత్యనారాయణ ధర్మకర్త మండలి సభ్యులు కందుకూరు రవి ఆర్యన్ సంతోష్ కుమార్ సుభాష్ గౌడ్ వేణుగోపాల్ గౌడ్ రాగం సిద్దేశ్వర్ జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ- కొల్చారం

ప్రయాణికుల సౌకర్యార్థం కోసం బస్ షెల్టర్ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల రాజిరెడ్డి భూమి పూజ చేశారు. సోమవారం కొల్చారం మండలం సంగాయిపేట గ్రామంలో మెదక్- జోగిపేట ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ప్రాంతంలో తన సొంత డబ్బులతో బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేయడంలో సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలో ఎక్కడైనా సరే ప్రజా సేవ చేస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే నియోజకవర్గంలో ప్రజల ఆదరాభిమానాలు మరింతగా ఉంటే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దర్శి రాజు, గ్రామ అధ్యక్షులు ఆగం గౌడ్, రేషన్ డీలర్ల సంఘం నాయకులు నిజాంపురం ప్రభాకర్ గుప్తా, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ప్రభాకర్, సంజీవరెడ్డి, ప్రవీణ్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సారధి కళాకారులారా..నిరుద్యోగ కళాకారుల పొట్టకొట్టకండి



నవతెలంగాణ-నిజాంపేట

డిపిఆర్ఓ అధ్వర్యంలో పని చేస్తూ పౌర సంబంధాల శాఖ లో జీతాలు తీసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ , ఇతర ప్రైవేట్ ప్రోగ్రాంలల్లో పాటలు పాడుతూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని కళాకారుడు వల్లపు స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. నిజాంపేట మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. బంగారు తెలంగాణ కోసం పల్లె పల్లె తిరిగి పాటలు పాడి ఉద్యమం చేసిన కళాకారులకు, చేసుకుందామంటే పనులు దొరుకక భార్య పిల్లలను సాదుకొలేక ఎన్నో అవస్థలు పడుతూ ఆకలి చావులతో అల్లాడుతున్న తరుణంలో ఒక వైపు సాంస్కృతిక సారదిలో ప్రభుత్వం నుంచి నెల నెల వేతనం తీసుకుంటూ మళ్ళీ వివిధ పార్టీల, ప్రచారాలలో కూడా డైరెక్ట్‌గా డబ్బులు తీసుకొని ప్రోగ్రాంలు చేస్తూ నిరుద్యోగ కళాకారుల జీవితాల్లో మట్టి కొట్టడం సరికాదన్నారు. ప్రైవేట్ ప్రోగ్రాంలు చేస్తుండగా సంబంధిత శాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని నిరుద్యోగ ఉద్యమ కళాకారుడు స్వామి అన్నారు. ఈ రోజు నిజాంపేట్‌లో జరిగిన బి.ఆర్.ఎస్ ఆత్మీయ సమ్మేళనం పార్టీ ప్రోగ్రామా లేకా ప్రభుత్వ ప్రోగ్రామా? ఆ ప్రోగ్రాంలో సారధి కళాకారులు ఎలా ప్రోగ్రాం చేస్తున్నారో సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సారధిలో ఉద్యోగం చేస్తూ ప్రైవేట్ ప్రోగ్రాంలు పార్టీల ప్రోగ్రాంలల్లో పాటలు పాడుతూ ప్రోగ్రాంలు చేస్తే ఇక సహించబోమని రాబోయే రోజుల్లో నిరుద్యోగ కళాకారులందరం ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు.

సాయి కృష్ణ అగ్రో ఇండస్ట్రీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని వెల్దుర్తి వెళ్లే మార్గంలో నూతనంగా నిర్మించిన సాయి కృష్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ బాయిల్డ్ రైస్ మిల్లును సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. రైస్ మిల్‌ను ప్రారంభించేందుకు వచ్చిన మదన్ రెడ్డిని నిర్వాకులు మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, సురేష్ యాదవ్‌లు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ , జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపీపీ వెంకట్ నర్సింగ్ రావు, శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, కౌన్సిలర్ అశోక్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీధర్ గుప్తా, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



నవతెలంగాణ- చేగుంట

విద్యార్థులు మంచిగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించి తల్లితండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని కెనరా బ్యాంక్ మేనేజర్ అనురాధ పేర్కొన్నారు. ఉమ్మడి చేగుంట మండలం పోతాన్ పల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నీటి వసతి ఇబ్బందులు కలగకుండా విద్యా జ్యోతి స్కీం కింద వాటర్ ప్లాంట్‌ను అందించి సోమవారం స్థానిక సర్పంచ్ కారంగుల సంతోష రెడ్డిలతో కలిసి ఉన్నత పాఠశాలలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి రూ.99 వేల వ్యయంతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను కెనరా బ్యాంక్ మాసాయిపేట బ్రాంచ్ నుంచి పాఠశాలకు అందించామన్నారు. సర్పంచ్ సంతోష మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీటి సమస్య తీరి, స్వచ్ఛమైన త్రాగునీరు అందడం జరుగుతుంది. జనరల్ మేనేజర్ అనురాధ కెనరా బ్యాంక్ తరపున వాటర్ ప్లాంట్, విద్యా జ్యోతి స్కీం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తరగతిలో మెరిట్ సాధించే బాలికలకు స్కాలర్షిప్, నగదు ప్రోత్సాహకాలు అందించామన్నారు. మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అనురాధ, డిప్యూటీ జనరల్ మేనేజర్ విజయ్ కుమార్, మాసాయి పేట మేనేజర్ డి.విఠల్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్‌లు సతీష్ కుమార్, సంపత్ కుమార్,బ్యాంక్ సిబ్బంది గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, రాజయ్య, గ్రామ సర్పంచి సంతోష సిద్దిరెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, ప్రాథమికోన్నత పాఠశాల హెడ్మాస్టర్ చరణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బాలసాయి హరిప్రసాద్, ఎస్ ఎం సి చైర్మన్ గణేష్, ఉపాధ్యాయులు అనుసూజ, స్రవంతి, సురేష్, గ్రామస్థులు దుర్గయ్య, శ్రీనివాస్, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.


కమ్యూనిటీ హాలును ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్రవ్యాప్తంగా సబ్బండ వర్గాల కమ్యూనిటీ భవనాల ఏర్పాట్లలో భాగంగా మండల పరిధిలో ఉప్పు లింగాపూర్ గ్రామంలో సీతారాముల దేవాలయం ప్రక్కన రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలును సోమవారం ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ స్థానిక సర్పంచి వంచ భాగ్యమ్మలతో కలిసి ప్రారంభించారు. సీతారాముల దేవాలయం వచ్చే భక్తులు సేద తీర్చుకోవడానికి కళ్యాణ మహోత్సవాలు జరుపుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. దేవాలయం పక్కన కళ్యాణ మండపం ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషకరమన్నారు వివాహ మహోత్సవాలకు శుభకార్యాలు జరుపుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సిసి రోడ్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి కోఆప్షన్ సభ్యుడు మన్సూర్ సోంపేట ఎంపీపీ హరికృష్ణ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి గ్రామ పెద్దలు సునంద రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు అధికారులు అన అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు విజయవంతం చేయాలి



నవ తెలంగాణ-టేక్మాల్ : టేక్మాల్ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పా టు చేశారు. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు వీరప్ప హాజరై వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశానికి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులతో నిర్వహించారు. కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఆత్మీయ సమ్మేళనానికి సిద్ధం కావాలని కోరారు. ఏఎంసీ వైస్ చైర్మన్ విక్రం గౌడ్, చింత రవి, మాజీ ఎంపిటిసి సిద్ధన్న, వెంకట్ గౌడ్, శేఖర్ రెడ్డి, సర్దార్, అశోక్ శ్రీను భాస్కర్, సూర్య రాజా గౌడ్ అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి

- మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేష్ గౌడ్



నవతెలంగాణ-మెదక్ టౌన్

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన జర్నలిస్టుల బతుకులు కొందరు స్వార్థ రాజకీయాల వలన చెట్ల కిందనే తెల్లారుతున్నయని నూతనంగా ఎన్నికైన మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొంతి నరేష్ గౌడ్, ఎర్ర ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మెదక్ ఎంపీడీఓ కార్యాలయ అవరణలో అసంపూర్తిగా ఉన్న ప్రెస్ క్లబ్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ప్రెస్ క్లబ్ పనులు ఏడేళ్లగా కొనసాగుతూనే ఉన్నాయని, దీంతో జర్నలిస్టులు చెట్ల కింద, హొటళ్లలో కూర్చోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణపు పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. అందరి సహకారంతో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు నర్సింహ చారి, గోపాల్ గౌడ్, వికాస్, లక్ష్మణ్ నవీన్, సురేందర్ రెడ్డి, సందీప్, సిద్దు, రాజాగౌడ్, రామకృష్ణ, నర్సింలు, కార్తిక్ ఉన్నారు.

అక్రమ బ్లాస్టింగ్‌లను నిలిపివేయాలి

- బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్న గ్రామస్తులు
- అనుమతులు లేని క్రషర్లపై చర్యలు తీసుకోవాలి
- బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి డిమాండ్



నవతెలంగాణ-కొల్చారం

అక్రమ బ్లాస్టింగ్‌లతో ఇళ్లు కూలిపోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి డిమాండ్ చేశారు. కొల్చారం మండలం రాంపూర్ శివారులోని కంకర మిషన్ బ్లాస్టింగ్ వల్ల ఇల్లు కూలిపోతున్నాయని ఆరోపించారు. సోమవారం మెదక్-నర్సాపూర్ జాతీయ రహదారిపై రాంపూర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన కంకర మిషన్ యజమాన్యం బోరు బ్లాస్టింగ్ పెట్టడంతో పెద్ద ఎత్తున శబ్దం వచ్చి ఇండ్లు కూలిపోతున్నాయని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్‌లు చేపట్టడంతో నిరుపేదలు ఇళ్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రైతులకు సంబంధించి బోరు మోటర్లు పడిపోతున్నాయని, పంటలపై దుమ్ము దూలి పడడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా బాధితులకు న్యాయం చేయకపోతే రెండు రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కొందరు అధికార పార్టీ నాయకులు బాధితులను భయ బ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి బెదిరింపులకు పాల్పడితే కంకర మిషన్ యజమాన్యంపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పోలీసులు ధర్నా చోటికి చేరుకుని రెండు రోజుల్లో కంకర మిషన్ యజమానిని పిలిపించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బీజేపీ నాయకులు ధర్నా విరమించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు దయాకర్ గౌడ్, కౌడిపల్లి మండల శాఖ అధ్యక్షులు రాకేష్, జిల్లా నాయకులు రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని రేణుక ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మొదట నందిగామ గ్రామం నుంచి నిజాంపేట మండల కేంద్రం వరకు వై వెంకటేశం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్లేశంలకు పుష్పగుచ్చాలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ 14 సంవత్సరాల పోరాటం తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, కేసీఆర్ పథకాలు దేశానికి ఆదర్శమన్నారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అమరసేనారెడ్డి మాట్లాడుతూ నిజాంపేట మండలంలో ఎక్కడ బోర్లు వేసినా నీరు వచ్చేది కాదని, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కృషితో పొలాలకు సాగునీరు అందించడం జరిగిందన్నారు. జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడై ఆత్మీయ సమ్మేళనానికి రాకపోవడమేమిటని పలువురు అసహనం వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవడం లేదంటూ పలువురు వాపోయారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అందే ఇందిరా కొండల్ రెడ్డి, నిజాంపేట సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు , ఉప సర్పంచ్ బాబు , కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి , రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సంపత్ , భాస్కర రావు, తిరుమల స్వామి దేవస్థానం చైర్మన్ ఆకుల మహేష్, నస్కల్ సర్పంచ్ కవిత, నందిగామ సర్పంచ్ ప్రీతీ, నిజాంపేట పార్టీ అధ్యక్షుడు చలిమేటి నాగరాజు, మండల పార్టీ యువజన అధ్యక్షుడు మావురం రాజు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు గోవరి నరసింహులు దయాకర్, కో ఆప్షన్ నెంబర్ ఎండి గౌస్, పిఎసిఎస్ డైరెక్టర్లు అబ్దుల్ , స్వామి గౌడ్, వెంకట స్వామి గౌడ్ , వివిధ గ్రామాల ప్రజలు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
మంగళవారం 28 మార్చి 2023



చదువుతోపాటు ఇతర రంగాలలో రాణించాలి

- ఏసీపీ చల్లా దేవా రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాలలో రాణించాలని అప్పుడే గుర్తింపు లభిస్తుందని ఏసీపీ చల్లా దేవా రెడ్డి అన్నారు. శ్రీ లంబోదర కల్చరల్ అకాడమి అద్వర్యంలో శ్రీ విష్ణు రాజ కూచిపూడి అకాడమీ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఉగాధి నృత్య సంబరాలు -2023 శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నృత్యాన్ని, కళాకారులను ప్రోత్సహిస్తున్న లంబోదర కల్చరల్ అకాడమి, శ్రీ విష్ణు రాజ కూచిపూడి అకాడమీ వారిని అభినందించారు. అనంతరం నాట్య విజ్ఞాన్ గొనే మౌనిక నాట్య గురువు వారి 45 మంది చిన్నారులచే నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. చిన్నారుల ప్రదర్శన తిలకించిన ఏసిపి చేతుల మీదుగా మెమోంటోలు, గోల్డ్ మెడల్ ప్రధానం చేశారు. వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని గుర్తించి ఉగాది పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు శివ కుమార్, మురళి, దొంతి రవి, నర్సింహారెడ్డి, సరస్వతీ రామశర్మ, జానపద గాయని లక్ష్మి దాస, నాగలక్ష్మి, బండి సుగుణ, నగర్ల సునీత, కళా అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని బౌద్ధ సంప్రదాయ పద్ధతిలో ఆవిష్కరించాలి



నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని బౌద్ధ సాంప్రదాయ పద్ధతి ప్రకారం ఆవిష్కరించాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాకం శ్రీరాములు విజ్ఞప్తి చేశారు. జాతీయ మాల మహానాడు బృందంతో ఈ భారీ అంబేద్కర్ విగ్రహ ఏర్పాట్లను సోమవారం సందర్శించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదండపురం సత్యనారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు అసాది పురుషోత్తం, సామల అశోక్, రాష్ట్ర అధికార ప్రతినిధులు బ్యాగరి వెంకటస్వామి, నీరటి రాములు, రాష్ట్ర కార్యదర్శి నాయకోటి రవికాంత్, బుట్టి సత్యనారాయణ, తాళ్ల వెంకటేష్, శంకర్, సంజీవ్, బాబురావు, రాజు, మోహన్, దేవేందర్ ఉన్నారు.

చేర్యాపూర్‌లో కంటి వెలుగు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని చేర్వాపూర్ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి సోమవారం ప్రారంభించారు. కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కౌన్సిలర్ మూర్తి సంధ్యారాణి, అంగన్వాడి టీచర్లు, ఆశాలు,పలువురున్నారు.

అభివృద్ధి పనులు శర వేగంగా పూర్తి చేయాలి

- మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులో జరుగుతున్న సిసి రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో స్థానిక కౌన్సిలర్ రహీముద్దీన్‌తో కలిసి సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల కృషితో అభివృద్ధిలో ముందుకు వెళుతున్నామన్నారు. మొదటి విడత సిసి రోడ్లు పూర్తి కాగానే రెండో విడతకు నిధులు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. స్థానిక కౌన్సిల్ సభ్యులు అందుబాటులో ఉండి సిసి రోడ్ల పనులు నాణ్యతగా చేయించుకోవాలని ఆయన సూచించారు. అంతేకాకుండా వేసవి కాలం అయినందున క్యూరింగ్ కూడా అదే స్థాయిలో ఉండాలని సంబంధిత కాంట్రాక్టులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుద్దీన్, కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, ఏతఉ శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు బాబా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో ఆరు అవార్డులు



నవతెలంగాణ-మర్కుక్

దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్‌లో భాగంగా మర్కుక్ మండలంలోని పలు గ్రామాలకు జిల్లా స్థాయిలో 6 అవార్డులు దక్కాయి. సిద్దిపేట జిల్లా కేంద్రంలో విపంచి ఆడిటోరియంలో జిల్లా పంచాయతీ రాజ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు, ఎఫ్ డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మల చేతుల మీదుగా అవార్డులు పొందిన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు శాలువాతో సత్కరించి మెమోంటో సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాండు గౌడ్ మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి సహకరించిన మండల ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు ఉపసర్పంచ్‌కు వార్డు సభ్యులకు గ్రామ పెద్దలు పుర ప్రముఖులకు ముఖ్యంగా పారిశ్యుద్ధ్య కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మర్కుక్ మండల వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి ,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటిసిలు,పంచాయతీ కార్యదర్శులు వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులున్నారు.

సమయపాలన పాటించని అధికారులు

- ఉ.11 దాటిన వారి జాడే లేదు



నవతెలంగాణ-మర్కుక్

మాదే ఆఫీసు మాఇష్టం వచ్చిన సమయానికి మేము వెళ్తాం మమ్మల్ని ఎవరేం చేయలేరు అని ఉదయం 11 అవుతున్నా ప్రభుత్వ కార్యాలయానికి ఉద్యోగులు రాని సంఘటన సోమవారం ఉదయం మర్కుక్ మండలంలో చోటుచేసుకుంది. ఉదయం 11 అవుతున్నా మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మండల పశువైద్యశాల కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. మండలంలో ఏ పని జరగాలన్నా మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ప్రజలు వెళ్తుంటారు. కానీ అందులో ఉన్న ఉద్యోగులు 11 అవుతున్నా కార్యాలయానికి రాకపోవడంతో వచ్చిన ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. 11 అవుతున్నా ఖాళీ కుర్చీలు దర్శనం ఇవ్వడంతో ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. 11 తర్వాత వచ్చి మద్యాహ్నం 3 గం,,లకు ఇంటికి వెళ్తున్నారు. ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సమయపాలనతో పాటు తమ విధులను సక్రమంగా నెరవేరుస్తారు. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం సమయపాలన పాటించకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయమే కదా తమ ఇష్టం వచ్చిన సమయానికి రావచ్చన్న ధీమాతో ఉద్యోగులు ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఉదయం 11 అవుతున్నా మండల రెవెన్యూ కార్యాలయం, ప్రజా పరిషత్ కార్యాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో తెలుస్తుంది. సిఎం మండలంలోనే ఈ పరిస్థితి ఉంటే రాష్ట్రంలో ఎలా ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సమయపాలన పాటించని ఉద్యోగులను గుర్తించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అంబేద్కర్, శివాజీ, తెలంగాణ తల్లి, బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ -జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో సోమవారం స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రాచర్ల నరేష్, కొండపోచమ్మ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ కావ్య ధర్గయ్య కో అప్షన్ ఎక్బల్, గ్రామ నాయకులు యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్, శివాజీ, తెలంగాణ తల్లి విగ్రహ పప్రతిష్టాపన, బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలంతా ఐకమత్యంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని మహనీయుల ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామస్తులు అందరి సహకారంతో ఒకేసారి అంబేద్కర్, తెలంగాణ తల్లి, శివాజీ విగ్రహాలకు భూమి పూజ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రధాన రోడ్డులో బస్టాండ్ లేక విద్యార్థులు ప్రయాణికులు ఇబ్బందుల గురవుతున్నారని అందరి సౌకర్యం కోసం బస్టాండ్ నిర్మాణానికి కూడా భూమి పూజ చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపసర్పంచ్ ఆజం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కనకయ్య, సీనియర్ నాయకులు బండారు నరసింహులు, రాములు గౌడ్, అంబేద్కర్ సంఘం నాయకులు వెంకటేష్, యాదయ్య , పోచయ్య, విష్ణు ,కరుణాకర్, బాలాజీ, టిఆర్ఎస్ నాయకులు రాజు, లింగం, దేశి రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రకు సంఘీభావం







నవతెలంగాణ-సిద్దిపేట

మతం, కులం పేరుతో దాడులు జరుగుతున్నాయని, మనం తినే తిండిపై, కట్టుకునే బట్టలపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధిస్తోందని, ఎర్రజెండాతోనే మన హక్కుల సాధన సాధ్యమవుతుందని ఆర్ఎస్‌పి ఉమ్మడి జిల్లా నాయకులు మన్నే కుమార్ అన్నారు. జన చైతన్య యాత్రకు సంఘీభావం తెలిపి సభలో ఆయన మాట్లాడుతూ మోడీ చాయ్ అమ్మి దేశ ప్రధాని అయ్యాడని, ఇప్పుడు దేశాన్ని, దేశ ప్రజలను అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆదాని, అంబానీల కోసమే మోడీ పాలన కొనసాగుతుందని, బిజెపి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అన్నారు. సిపిఎం పార్టీ చేపట్టిన జనచైతన్య యాత్రకు తమ పూర్తి మద్దతు ఉందన్నారు.

నవతెలంగాణ - సిద్దిపేట

అత్యంత ప్రభావం చూపే యాత్రగా జనచైతన్య యాత్ర మిగులుతుందని, ప్రజలను చైతన్యం చేస్తుందని న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శ్రీకాంత్ అన్నారు. జన చైతన్య యాత్రతో సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో అనేక చట్టాలు వచ్చాయని, అవి కలిసి ఉండే వారిని విభజించే మాదిరిగా ఉన్నాయని అన్నారు. లవ్ జిహాద్, గర్ వాపాస్ కార్యక్రమాలను చేస్తున్నారని, ప్రశ్నిస్తే అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేస్తున్నారని అన్నారు. బ్రాహ్మణ హిందూయిజం పెరుగుతుందని అన్నారు. ఐక్య పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఎదుర్కోవచ్చని అన్నారు.

నవతెలంగాణ - సిద్దిపేట

కార్మికుల ఎన్నో ప్రాణ త్యాగాల ఫలితంగా 44 కార్మిక చట్టాలు వచ్చాయని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు కోడులుగా విభజించి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని సిపిఐ జిల్లా నాయకులు లక్ష్మణ్ అన్నారు. జనచైతన్య యాత్రకు సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ చేపట్టిన ఈ యాత్రతో ప్రజలలో చైతన్యం వచ్చిందని, యాత్రకు తమ మద్దతు కూడా ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను అమ్మతు కార్మికులకు పని లేకుండా చేస్తుందని, కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కు లేకుండా చేసిందని అన్నారు. త్వరలోనే తమ పార్టీ ఆధ్వర్యంలో కూడా యాత్రలు చేపట్టనున్నట్లు తెలిపారు. సిపిఐ పార్టీ నుండి బన్సిలాల్, శంకర్, జనార్దన్ లు యాత్రకు సంఘీభావం తెలిపారు.

గ్రామస్థాయి నుంచి చైతన్యం చేద్దాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవ తెలంగాణ - సిద్దిపేట: మతోన్మాదానికి వ్యతిరేకంగా, మోడీ పరిపాలన విధానాన్ని గ్రామస్థాయిలో ప్రజలకు తెలిసే విధంగా జన చైతన్య యాత్ర చేపట్టడం జరిగిందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. ప్రజలలో కదలిక వచ్చిందని, ప్రజలను, చట్టాలను మోడీ ప్రభుత్వం తప్పుదారి పట్టిస్తుందని, గ్రామస్థాయిలో మనం ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఐదో రోజు జన చేతన యాత్ర సిద్దిపేటకు చేరుకుందని, బహిరంగ సభ అనంతరం చేర్యాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జనగామ జిల్లాకు చేరుకుంటుందని తెలిపారు. యాత్రకు బైకు ర్యాలీ ద్వారా స్వాగతం పలికామన్నారు.

విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీ అమలు చేయించాలి

- జన చైతన్య యాత్ర బృందానికి యూ ఈ ఈ యూ నాయకుల వినతి పత్రం

నవతెలంగాణ - సిద్దిపేట

విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీ అమలు చేయించాలని కోరుతూ యూఈఈయూ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర బృందానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని, తమ సమస్యల పరిష్కారానికి మద్దతుగా ఉండాలని బృందానికి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఆర్టిజన్ కార్మికులను వెంటనే కన్వర్షన్ చేయాలని కోరారు. జన చైతన్య యాత్రకు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు టి కిరణ్, రాజు ,సంపత్, కనకరాజు పాల్గొన్నారు.



నవ తెలంగాణ - సిద్దిపేట

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లాకు వచ్చిన జనచైతన్య యాత్ర నాయకులకు జిల్లా స్నేహ ఇంటి పని వారి సంగం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించినట్లు సంగం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలని జన చైతన్య యాత్ర బృందానికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, డబుల్ బెడ్ రూమ్ , ఈఎస్ఐ కార్డ్ , గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ ఇంటి పని వారల సభ్యులు అనిత, అమూల్య, యాదమ్మ రాజేశ్వరి ,యాదమ్మ, లక్ష్మి, దేవమ్మ పాల్గొన్నారు.



మంత్రి చేతుల మీదుగా జిల్లా స్థాయి అవార్డు



నవతెలంగాణ-నంగునూరు

దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ జిల్లా స్థాయి అవార్డుకు నంగునూరు మండలంలోని అప్పలాయ చెరువు గ్రామం ఎంపికైంది. చైల్డ్ ఫ్రెండ్లీ అనే అంశంపై పంచాయతీ అవార్డును మంత్రి హరీష్ రావు, కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నట్లు గ్రామ సర్పంచ్ గట్టు మల్లవ్వ తెలిపారు. అవార్డుకు సహకరించిన మండల ప్రజాప్రతినిధులు, అధికారులకు, గ్రామ ప్రజలకు ఉపసర్పంచ్ సాయి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గట్టు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

కంటివెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ కొండపాక

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోనాయిపల్లి సర్పంచ్ మిట్టపల్లి వసంత రుషి తెలిపారు. సోమవారం రోజున గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

దేశం మొత్తం కాంగ్రెస్ వైపే చూస్తుంది

- బీజేపీని బొంద పెట్టే రోజులు దగ్గరపడ్డాయి
- ఉమ్మడి మెదక్ జిల్లా పార్లమెంట్ ఇంచార్జీ జగదీష్

నవతెలంగాణ-సిద్దిపేట:

బీజేపీ అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజలందరూ గమనిస్తున్నారని, రాహుల్ గాంధీ వైపే దేశం మొత్తం ఎదురు చూస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్చార్జి జగదీష్ అన్నారు. సోమవారం స్థానిక ముస్తాబాద్ చౌరస్తా వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ సంకల్ప దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీకతో కలిసి ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారం ఉందనే అహంకారంతో రాహుల్ గాంధీపై లేనిపోని అభియోగాలు మోపుతూ, న్యాయ వ్యవస్థను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. రాజకీయంలో పరస్పరం వ్యాఖ్యలు చేసుకోవడం సహజమేనని, దానిని ఆసరాగా తీసుకుని అధికార మదంతో బీజేపీ ఇలా వ్యవహరించడం తగదన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే, రాహుల్ గాంధీపై తప్పుడు కేసులు బనాయించి, ఎంపీగా అనర్హత వేటు వేశారన్నారు. పార్లమెంటు సమావేశాల్లో విపక్షాలు అదాని అక్రమ సంపాదనపై నిలదీస్తుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దరిపల్లి చంద్రం, సూర్య వర్మ, ఆంక్ష రెడ్డి , గంప మహేందర్, గూడూరి శ్రీనివాస్, షాబుద్దీన్, దాస అంజయ్య, చంద్రశేఖర్, మండల అధ్యక్షులు తప్పెట శంకర్, బర్మా రామచంద్రం, రాములు, బిక్షపతి, మిట్టపల్లి గణేష్, చింతల్ రాజేశ్వర్ మార్గ, సతీష్ గౌడ్, గయాజుద్దీన్, మమతారెడ్డి, పద్మ నరసవ్వ, స్వప్న అనిల్, రఘుపతి , అశోక్ గౌడ్ ,పొన్నాల నరసారెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, నందు, అంజి, జిత్తు, వంగరి నాగరాజు, శంకు గౌడ్, తదితరలు పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం పెద్దపీట

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ- గజ్వేల్

మాతా శిశు సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం అమ్మది పూర్ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ పక్షం సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పోషణ ఆహారం సకాలంలో అందించాలన్నారు. శిశు సంక్షేమానికి లక్షలాది మంది చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. మహిళలు, పిల్లలు, కిశోర బాలికల పోషణ, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్టు పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దీని ద్వారా రక్తహీనత తగ్గించడం హిమోగ్లోబిన్ శాతం పెంచడం జరుగుతుందన్నారు. ఆహారం, పాలు, గుడ్లు, భోజనం కల్పించాలన్నారు వైద్య పరీక్షలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఆశయాలను అనుగుణంగా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వెంకట రాజమ్మ, సర్పంచ్ చాలా నవీన శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కరీముద్దీన్, ఎంపీటీసీ ఆనందం, మెడికల్ ఆఫీసర్ ప్రణయ్ రాజు, సూపర్వైజర్ భవాని, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రజలు వినియోగించుకోవాలి

- తోటపల్లి కంటి వెలుగు శిబిరంలో జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ
- ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనుల పరిశీలన







నవతెలంగాణ-బెజ్జంకి

కంటి వెలుగు శిబిరాలను ప్రజలు వినియోగించుకుని జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని జెడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ సూచించారు. సోమవారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య కేంద్ర నిర్మాణ పనులను రోజాశర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన కంటి వెలుగు శిబిరాలు దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.మంత్రి తన్నీర్ హరీశ్ రావు జిల్లాలో ఉండడం అభినందనీయమన్నారు. ఆరోగ్య కేంద్ర నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఏఎంసీ చైర్మన్ రాజయ్య, సర్పంచ్ బోయినిపల్లి నర్సింగ రావు, ఎంపీటీసీ నల్లగొండ లక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ దీటీ రాజు, బీఆర్ఎస్ చేరికల కమిటీ చైర్మన్ బోయినిపల్లి శ్రీనివాస రావు, నాయకుడు మాశం బాబు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు బృహత్తర కార్యక్రమమని ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యానికేతన్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ రాజమౌళితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు పేదల జీవితాల్లో కొత్త వెలుగులు ఇస్తుందని, రెండవ విడత కంటి వెలుగు దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జఖియుద్దిన్, స్థానిక కౌన్సిలర్ రహీమ్,కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, బాబా, సాదుల్ పాష, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో కంటి వెలుగు శిబిరం ఏడు రోజులపాటు కొనసాగుతుంది. గ్రామంలో కంటి పరీక్షలు చేసిన వారికి సోమవారం ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమలో ఎంపీటీసీ బెదురు తిరుపతి, హెల్త్ అసిస్టెంట్ భాస్కరాచారి నాయకులు, బాస్కర్ రెడ్డి, మల్లేశం, తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, నర్సింలు, యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-దుబ్బాక

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో భాగంగా దుబ్బాకలోని ఎస్ఆర్, వాగ్దేవి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. సోమవారం జరిగిన ఫిజిక్స్-2,ఎకనామిక్స్-2 పరీక్షలకు 683 మంది విద్యార్థులకుగాను 650 మంది హాజరుకాగా 33 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి



నవతెలంగాణ-దుబ్బాక

నిత్య జీవితంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. బాలికల్లో రక్తహీనత సమస్య నివారణకు ఐరన్ ఉన్న ఆహారపదార్థాలు, త్రుణ ధాన్యాలు, ఆకుకూరల్ని ఎక్కువగా తీసుకోవాలలని సూచించారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ చంద్రకళ అధ్యక్షతన నిర్వహించిన 'పోషణ పక్షం' కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ వనిత భూమిరెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జడ్పిటిసి కడతల రవీందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మార్చి 20 నుంచి ఏప్రిల్ 3 వరకు నిర్వహిస్తున్న పోషణ పక్షంలో భాగంగా దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించాలన్నారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత, వాటి వల్ల కలిగే ఉపయోగాలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. అంతకుముందు ఐసిడిఎస్ కార్యాలయం నుంచి తెలంగాణ తల్లి విగ్రహ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటప్రసాద్, దుబ్బాక బ్లాక్ కోఆర్డినేటర్ శ్యామ్సన్, సూపర్వైజర్లు అనురాధ, విజయలక్ష్మి, అంతుల్, గిరిజ, రాజేశ్వరి, స్వరూప, రేణుక, ఐసిడిఎస్ సిబ్బంది సురేష్, జనార్దన్, సుధారాణి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

రాబోయే అధికారం కాంగ్రెస్ పార్టీదే

- కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

రానున్న సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డెలిగేట్ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం దిలాల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ జోడోయాత్ర నిర్వహించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదవారు ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఐదు లక్షలు ఇస్తుందన్నారు. నిరుద్యోగ భృతి, రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన వాతావరణం ఉన్నదన్నారు. గ్రామీణ ప్రాంతంలో ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, అదే విధంగా అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు రైతు వ్యతిరేక విధానాలు కాంగ్రెస్ పార్టీకి కలిసి వస్తున్నాయన్నారు. తొమ్మిదేళ్లయిన రైతుకు రుణమాఫీ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. రుణమాఫీ చేస్తామని రెండుసార్లు ఓట్లు వేయించుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు వచ్చే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమృత రెడ్డి, నరసింహారెడ్డి, లచ్చిరెడ్డి, బోనాల నరసింహులు, బండ నర్సింలు, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్గర్, కృష్ణారెడ్డి, దేవేందర్, నాగరాజు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం 28 మార్చి 2023



పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నవతెలంగాణ-మర్కుక్



రోడ్డు పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో నిర్మిస్తున్న ప్రదాన సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. పనులను తర్వగా చేయాలని, అలసత్వం వహించోద్దని ఆయన సదరు కాంట్రాక్ట్ కు సూచించారు.

కొండ దిగి చెరువు దారి

నవతెలంగాణ ములుగు



కొండపోచమ్మ సాగర్ నీటిని జప్తిసింగాయపల్లి కాల్వలోనికి విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏఎంసీ చైర్మన్ జాంగిర్ మాట్లాడుతూ ఎండిన బీడు భూములను తడ్పడానికి రైతును రాజును చేయడానికి కెసిఆర్ కంకణం కట్టుకున్నారని అన్నారు. కొండపోచమ్మ జలాశయం నుండి నీటిని జెట్టిసింగాయపల్లి కాల్వలోనికి విడుదల చేశామన్నారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి ఎంపీటీసీ లింగారెడ్డి హరిబాబు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి సర్పంచ్ నీలం కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ లేని రుణపత్రాల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో సోమవారం 39 డ్వాక్రా గ్రూపులకు రూ. 10,18,745 వడ్డీ లేని రుణాల పత్రాలను పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బెదురు తిరుపతి, మాజీ మార్కెట్ సంగు పురెందర్, మార్కెట్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, నాయకులు డాకూరి భాస్కర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మల్లేశం, మల్లారెడ్డి, నర్సింలు, సీసీ మల్లేశం, సీఏలు రజిత, రమ, అన్ని మహిళా సంఘాల గ్రూపుల అధ్యక్షురాలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకొని సమాజ సేవలో నిమగ్నం కావాలని బాయ్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగ అధ్యక్షులు మాచర్ల బాలరాజు అన్నారు. సోమవారం కళాశాల మొదటి ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో బూరుగుపల్లిలో జరుగుతున్న ఎన్. ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు గ్రామాలను అధ్యయనం చేసినప్పుడే అక్కడ ప్రజలు ఏ సమస్యలతో బాధపడుతున్నారో అవగాహన కలుగుతుందన్నారు. గ్రామ సర్వే చేసి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. ఇలాంటి ప్రత్యేక శిబిరాల వల్ల వాలంటీర్లు సర్వతో ముఖాభివృద్ధి చెందుతారన్నారు. వాలంటీర్లు క్రమశిక్షణ కలిగివుండి శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి వాలంటీర్ పొద్దున్నే వ్యాయామంతో పాటు రోజుకు రెండు సార్లు ధ్యానం చేయాలని పేర్కొన్నారు. మనం చేయాల్సిన పని మీద మన మనసు నిమగ్నం కావాలంటే ధ్యానం తప్పనిసరన్నారు. పరస్పర సహకారం అలవర్చుకోవాలని కోరారు. ఈ ప్రత్యేక శిబిరంలో భాగంగా వాలంటీర్లు బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంకుడు గుంత తవ్వారన్నారు. బయట పాఠశాల గోడలకు పర్యావరణ అవగాహన కోసం నినాదాలను, చిత్రాలను గీశారని తెలిపారు. గ్రామ పంచాయితీ నర్సరీలో, పల్లె ప్రకృతి వనంలో చెత్తా చెదారం తీసివేసి పరిసరాలను శుభ్రం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు శాఖాధిపతి డా. వెల్దండి శ్రీధర్, సీనియర్ అధ్యాపకులు డా. ఎస్. రమేష్ బాబు, ఎన్. ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.విజయ భాస్కర్ రెడ్డి, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజశేఖర్, తెలుగు అధ్యాపకులు ఎం. సాయికృష్ణ, స్వామి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం కట్కూరు గ్రామంలో మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణ పనులు చేస్తుండగా సోమవారం ప్రమాదవశాత్తు ఇద్దరు కూలీలు జారిపడగా ఇందులో ఎక్కలూరి రవి(30) తండ్రి పెద్ద సుబ్బయ్య ప్రకాశం జిల్లా అక్కంపేట గ్రామానికి చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి గుడిల రవి (26) తండ్రి మాలకొండయ్య డక్కునూరు గ్రామం వ్యక్తికి రెండు కాళ్లు విరిగిపోయాయి. వెంటనే మిగతా కూలీలు వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న అక్కన్నపేట ఎస్సై తాండ్ర వివేక్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. సోమవారం ఉదయం ట్యాంకు నిర్మాణ పనుల్లో భాగంగా తమ్ముడు రవి, గుడిల రవి కట్టెలపై నిలబడి సిమెంటును తాడు సహాయంతో పైకి లాగుతుండగా, కట్టెలు విరిగి ఇద్దరు కింద పడిపోయారు. ఇందులో ఎక్కలూరి రవికి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గుడిల రవి కాళ్లకు గాయాలవ్వడంతో ఆయన్ని కరీంనగర్ ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ తెలియజేశారు. మృతుని అన్న ఎక్క లూరి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఎస్ఐ వివేక్ తెలిపారు.

హుస్నాబాద్‌లో లక్ష్మీకాంతారావు విగ్రహం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వజ్రోత్సవాలలో భాగంగా పాఠశాలకు పునాదులు వేసిన భోప్పరాజు లక్ష్మీకాంతరావు విగ్రహాన్ని హుస్నాబాద్ లో ఏర్పాటు చేసి స్మరించుకుందామని పూర్వ విద్యార్థులు సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లక్ష్మీ కాంతారావు పాఠశాల ప్రారంభంతోపాటు మండల ప్రజా పరిషత్, సబ్ స్టేషన్, పోలీస్ స్టేషన్, బస్సు డిపో, రెవెన్యూ ఆఫీస్, తో పాటు అనేక ప్రభుత్వ రంగ సంస్థ లను నెలకొల్పిన స్ఫూర్తి ప్రదాత లక్ష్మీకాంతరావు అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. పాఠశాల 70 సంవత్సరాల వజ్రోత్సవం లో విగ్రహన్ని ఏర్పాటు కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యర్తులు, కొత్తపల్లి సత్యనారాయణ ,ఎగ్గోజు సుదర్శనాచారి, తిప్పారపు రమేషాచారీ, వంగోజు భాస్కరాచారి పాల్గొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా మంద శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామ గీతా పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు సోమవారం గౌరవెల్లి గ్రామంలో ఆ సంఘం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులుగా మంద శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బైరగోని రవీందర్ గౌడ్, ఏడుగురు డైరెక్టర్ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మంద శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆయన ఎన్నిక పట్ల సహాయ సహకారాలను అందించిన గౌరవెల్లి గ్రామ గౌడ కులస్తులకు కృతజ్ఞతలు తెలియజేసారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మృతుని కుటుంబానికి పీఏసీఎస్ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన మిట్టపెల్లి నాగిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ బండి రమేశ్, మాజీ ఎఎంసీ చైర్మన్ అక్కరవేణి పోచయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో రెండు అవార్డులు

- సర్పంచ్‌లకు అవార్డులు అందజేసిన మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ-మర్కుక్



దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్‌లో భాగంగా మర్కుక్ మండలం ఎర్రవల్లి, మర్కుక్ ,పాతూరు,గ్రామాలు జిల్లా స్థాయిలో వాటర్ సఫీషియెంట్, క్లీన్ అండ్ గ్రీన్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో విపంచి ఆడిటోరియం లో జిల్లా పంచాయతీ రాజ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖామాత్యులు హరీశ్ రావు చేతుల మీదుగా జిల్లాలోనే కేటాయించిన రెండు విభాగాలలో మొదటి స్థానంలో నిలిచిన ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ భాగ్య బిక్షపతి, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఉప్పరి అరు నర్సింలులను శాలువాతో సత్కరించి మెమొంటో సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సహకరించిన గ్రామ పంచాయతీ పాలక మండలికి, సభ్యులు గ్రామ పెద్దలు పుర ప్రముఖులు ముఖ్యంగా పారిశుధ్య కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, మర్కుక్ మండల ఎంపీపీ పాండు గౌడ్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డిలు,ఎంపీడీవో ప్రవీణ్,ఎంపీవో రాజలింగం,డా.శ్రీనివాస్ కార్యదర్శులు వికాస్ రెడ్డి,మౌన, వార్డు సభ్యులు తదితరులున్నారు.

బహుజనుల సంకెళ్లను తెంచుకోవాలి

బహుజన రాజ్యాధికారం కొసం పోరాటం తప్పదు



నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండల కేంద్రంలో బీఎస్పీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు ఓమ్ ప్రకాష్ విలేకరుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు పెద్ద సంఖ్యలో బహుజన రాజ్యం కోసం పోరాడాలన్నారు. బహుజల బతుకులు మారాలంటే ఒక్క బిఎస్పీతో మాత్రమే సాధ్యం అని తెలిపారు. ఈ రోజు గురుకుల్లో బహుజన బిడ్డలకు అంబెడ్కర్ కలలుగన్న విద్య అందుతుంది అంటే అది కేవలం ప్రవీణ్ కుమార్‌తో మాత్రమే సాధ్యమైందన్నారు. అన్ని కులాలు మతాలు ఏకతాటిపైకి వచ్చి బహుజన గళాన్ని వినిపించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఇంకా ఎన్నిరోజులు బానిసలుగా బ్రతుకులు ఎల్లదిస్తామని, ఇప్పటికైన బానిస సంకెళ్లు తెంచుకొని బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడాలన్నారు. దొరల నియంతల పాలనకు చరమగీతం పాడక తప్పదు అని తెలిపారు. అందుకు బహుజన వాదులు అందరు సిద్ధం కావాలని కోరుతున్నామన్నారు.

జశ్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు నిరాహార దీక్ష

నవ తెలంగాణ-గజ్వేల్ : ఎంపీ రాహుల్ గాంధీపైన అనర్హత వేటు వేయడం బీజేపీ అహంకార వైఖరికి నిరసిస్తూ మంగళవారం ఒక్కరోజు నిరాహార దీక్ష చేస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టీపీసీసీ డెలిగేట్ సభ్యులు జశ్వంత్ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాహుల్ గాంధీపైన అనర్హత వేటు వేయడం ద్వారా బీజేపీ పార్టీ పతనం ఆరంభమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొన్యాల కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు అజ్గర్, కృష్ణారెడ్డి, నర్సంపల్లి నాగరాజు, దేవేందర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిని వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాష్‌ను వెంటనే విడుదల చేయాలని సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేవైఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణ కంటి నరేష్ మాట్లాడుతూ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాష్ ను 13 రోజులుగా జైల్లో పెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు, రాష్ట్రంలో జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి, హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి తోట సమ్మయ్య, బొల్లి శ్రీనివాస్, ఎగ్గోజు నవీన్, ఇటిక్యాల కుమారస్వామి, ఎగ్గోజు రాజు, బొప్పిశెట్టి సాయి, ఎగ్గోజు రాజేష్ ,అధికార ప్రతినిధి ఆషాడపు శ్రీనివాస్ కార్యదర్శి అబిడి లింగారెడ్డి, బోయిని ప్రశాంత్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

నవతెలంగాణ మిరు దొడ్డి



ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం అక్బరుపేట-భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన రాచకొండ బాలునర్సిలుకు రూ.28 వేలు, బొమ్మ భిక్షపతికి రూ.10 వేలు, దోమకొండ చంద్రం రూ.40 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య భూంపల్లి లో బాధితులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆపదలో ఉన్నవారికి ఆదుకునే ప్రభుత్వం అని అన్నారు.చెక్కులు మంజూరు చేసిన మంత్రి హరీష్ రావు గారికి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గార్లకు వెంకటయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. చెక్కులు అందజేసిన కార్యక్రమంలో వెంకటయ్య తో పాటు అక్బరుపేట-భూంపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జిడిపల్లి రవి చిట్టాపూర్ సర్పంచ్ రాజు వార్డు సభ్యులు దోమకొండ నర్సింలు బొల్లు స్వామి అబ్బుల బాలగౌడ్ బిఆర్ఎస్వీ యూత్ అధ్యక్షుడు రాచకొండ నరేష్ నిల నర్సింలు అయితం మల్లయ్య బొల్లు ఎల్లయ్య అయితం రాజమల్లయ్య ఉన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడి మృతి

నవతెలంగాణ కొండపాక



ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి గ్రామ శివారులో చోటుచేసుకుంది. త్రీ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన గొడుగు రవి(18) తన మిత్రునితో కలిసి బంగారం గ్రామం వెళ్లి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో దుద్దెడ గ్రామ సమీపంలోకి రాగానే బైక్ అదుపుతప్పి కింద పడిపోగా తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ పై ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి గాయాలయ్యాయి. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు త్రీటౌన్ సిఐ భాను ప్రకాష్ తెలిపారు.

అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ మృతి

నవతెలంగాణ కొండపాక



అనారోగ్యంతో బాధపడుతూ కుకునూరు పల్లి మాజీ ఎంపిటిసి పోల్కంపల్లి యాదగిరి సోమవారం ఉదయం కన్నుమూశారు. ఆయన మృతదేహానికి ఫారెస్ట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు అదేవిధంగా పలువురు నాయకులు ఆయనకు నివాళులర్పించి ఆయన బిఆర్ఎస్ పార్టీకి, గ్రామానికి చేసిన సేవలు గుర్తు చేశారు

నేటి నుండి కాన్గల్‌లో కంటి వెలుగు

నవతెలంగాణ-తొగుట

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీ క్షలు చేసుకోవాలని వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడు తూ మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో కంటి వెలుగు శిబిరం ముగిసిందని అన్నారు.మంగళవా రం నుండి 8 రోజుల పాటు కాన్గల్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరం కొనసాగనుందని తెలిపారు. ఈ అవకాశా న్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు, గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తప్పు చెప్పను.. తప్పించుకోను

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ-జిన్నారం

'నేను తప్పు చెప్పను.. తప్పించుకోను. అబివృద్ధి మంత్రం నా నైజం' అని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం గడ్డపోతారం పులిగిల్ల ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ జిన్నారం మండల శాఖ అధ్యక్షులు రాజేష్ అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, సీనియర్ నేత, గడ్డపోతారం గ్రామపంచాయతీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారిల తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 14 ఏండ్ల ఉద్యమ నేపథ్యంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పాలనలో తెలంగాణ సస్యశ్యామలమై సుభిక్షంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో వంద సీట్లు మెజారిటీతో కెసిఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పటాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ బీజేపీలు జెండా, ఎజెండా లేకుండా.. నియోజకవర్గానికి ప్రజలకు ఎలాంటి అభివద్ధి కార్యక్రమాలు చేస్తామో చెప్పకుండా, స్పష్టమైన ఆలోచన విధానం లేకుండా రాజకీయాలు చేస్తుంటే ప్రజలు చూస్తూ ఊరుకుంటారా అని అన్నారు. 9 ఏళ్ల కేసీఆర్ ముఖ్య మంత్రి పాలనలో రాష్ట్రంలో విప్లవాత్మకమైన అభివద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. కాగా అంతకుముందు మ్మెల్యేకు గులాబీ దళ యువ నేతలు భారీ స్వాగతాన్ని పలికారు. ఓపెన్ టాప్ జీప్ పై ఎమ్మెల్యే నాయకులను వెంటబెట్టుకుని అభివాదం చేస్తూ యువకులను, కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ గులాబీ దళ శ్రేణుల భారీ నినాదాల మధ్య ముందుకు సాగారు. మండల కేంద్రమైన జిన్నారం గురుకుల పాఠశాల చౌరస్తా నుండి గడ్డపోతారం లోని పులిగిల్ల ఫంక్షన్ హాల్ వరకు భారీ స్థాయిలో కొనసాగిన గులాబీ శ్రేణుల భారీ మోటర్ సైకిల్ ర్యాలీ ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన వారిని విశేషంగా అలరించింది. సర్పంచులు ప్రకాశించారి, లావణ్య శ్రీనివాస్ రెడ్డి, సరిత సురేందర్ సురేందర్, రేఖ కష్ణ,జనార్ధన్,లావణ్య జీవన్ కుమార్,శెట్టి శివరాజ్, ఆంజనేయులు, ఖదీర్, వెంకటయ్య,ప్రశాంతి నరేందర్, సత్యనారాయణ,ఎంపీటీసీలు స్వాతి ప్రభాకర్ రెడ్డి, బత్తుల సంతోషి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చీకుర్తిలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-న్యాల్‌కల్ : మండలంలోని చీకుర్తి గ్రామంలో మినరల్ వాటర్‌తో చలివేంద్రాన్ని సర్పంచ్ సరోజిని భూమారెడ్డి గ్రామస్తులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎండాకాలంలో దాహార్తి తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రామకష్టారెడ్డి, సుజాత శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సంగారెడ్డి, సంగప్ప, తులసి రామ్ ఉన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

నవతెలంగాణ-గుమ్మడిదల : గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానున్నదని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మద్ది వీరారెడ్డి అన్నారు. మండలంలోని కానుకుంట గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంజాత్ ఖాన్, ఉపాధ్యక్షులుగా వై శంకర్, బి.నర్సింగ్ రావు జాయింట్ సెక్రటరీగా ఆకుల సందీప్, జంగిటి శ్రీశైలం, కోశధికా రిగా జి.యాదగిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా తలారి గణేష్, ఉపాధ్యక్షులుగా జుర్రు ప్రసాద్,జాయింట్ సెక్రటరీగా అవినాష్ రెడ్డి,కోశాధికారిగా ఖాదిర్‌లను ఎన్నుకయ్యారు. ఈ కార్యక్రమంలో మద్ది ప్రతాప్ రెడ్డి, పుట్ట నర్సింగ్, దోమడుగు ఎంపిటిసి గోవర్దన్ గౌడ్, సర్పంచ్ బేకు నీలమ్మ, నక్క రవీందర్ గౌడ్,నర్సింహ రెడ్డి, బిక్షపతి, జుర్రు వెంకటేష్, చంద్రప్ప, సత్తయ్య, యదయ్య, మల్లేష్, మహిపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

నవతెలంగాణ-తొగుట : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అని టీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సిలి వేరి మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్యలు అన్నారు. సోమవారం మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బ్యాగరి కవితకు రూ.23 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేదలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఉపసర్పంచ్ సురేష్, యాదవ రెడ్డి, నరసింహారెడ్డి, పులిందర్ రెడ్డి, చెన్నయ్య, మల్లేశం, సత్త య్య పాల్గొన్నారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-నంగునూరు



ఎలాంటి అనుమతి లేకుండా నంగునూరు పెద్దవాగు నుండి ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు రాజ గోపాల్ పేట ఎస్సై ఎల్.రాజుగౌడ్ తెలిపారు. ఆదివారం రాత్రి పది గంటల సమయంలో అక్కెనపల్లి గ్రామానికి చెందిన నాలుగు ఇసుక ట్రాక్టర్లు ఏలాంటి అనుమతి లేకుండా నంగునూరు పెద్దవాగు నుండి ఇసుక తరలిస్తున్నారని రెవెన్యూ ఇన్స్పెక్టర్ సమాచారం మేరకు రాజగోపాల్ పేట పోలీసులు వాటిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. సోమవారం ఆ ట్రాక్టర్ల మీద తగు చర్యలు తీసుకోవాలని నంగునూరు తహశీల్దార్ కు పంపామన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుమ్మరి సైదయ్య కుటుంబాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి డెలిగేట్ సభ్యులు మాదాడి జస్వంత్ రెడ్డి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మరణం అనేది ప్రతి వ్యక్తికి సహజమని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొన్యాల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అజ్గర్,కృష్ణారెడ్డి, నాగరాజు, దేవేందర్, అక్కరం యాదగిరి,కొనాపూర్ యాదగిరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు అంటేనే జేపీ తండా గ్రామం



- మారుమూల జేపీ తండా సిద్దిపేట జిల్లాకే ఆదర్శం

నవతెలంగాణ-నంగునూరు

క్లీన్ అండ్ గ్రీన్, శానిటేషన్ విభాగంలో ఉత్తమ జాతీయ అవార్డును నంగునూరు మండలంలో జేపీ తండా గ్రామానికి ప్రథమ బహుమతి దక్కింది. జిల్లా స్థాయిలో మొదటి జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు జేపీ తండా గ్రామం ఎంపికైంది. జిల్లా జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును సిద్దిపేట విపంచిలో మంత్రి హరీశ్ రావు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బిక్షపతి నాయక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, నంగునూరు మండలం ప్రజా ప్రతినిధులకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానన్నారు. ఈ అవార్డులు కృషి చేసిన మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమా వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైరన్ రాగుల సారయ్య, సోసైటి చైర్మన్లు మహిపాల్ రెడ్డి , రమేష్ గౌడ్ , ఆయిల్ ఫామ్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమి రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు బద్దిపడగ కిష్టారెడ్డి, ఎంపీటీసీ ఎడ్ల జ్యోస్న నర్సింహ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు లింగం గౌడ్, సీనియర్ నాయకులకు, డీపీఓ, డీఎల్పీఓ, ఎంపీడీఓ, ఎంపీఓ, కార్యదర్శి, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు, విద్యార్థి, యువజన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

గర్భిణీ స్త్రీలు పోషకాహారాన్ని తీసుకోవాలని సర్పంచ్ బద్దిపడగా లలిత కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం అలాగే చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ బలంగా ఉంటుందని ఆమె తెలిపారు. అలాగే చిరుధాన్యాలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. బాలికల్లో రక్తహీనత లోపాన్ని నివారించడానికి ఆకుకూరలు దోహదపడతాయని, ప్రతి ఒక్కరు ఆకుకూరలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిడిపిఓ శారద, బ్లాక్ కోఆర్డినేటర్ కనకరాజు ,సూపర్వైజర్ పుష్పలత, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు, కిశోర బాలికలు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు

గజ్వేల్ రూపురేఖలు మార్చిన సీఎం కేసీఆర్

- మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మణికొండ లక్ష్మి కాంతారావు



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ఇలా అభివృద్ధి చెందుతుందని నేను అనుకోలేదని, గజ్వేల్ రూపురేఖలు 9 సంవత్సరాల లోనే మారిపోయినట్లు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ మణికొండ లక్ష్మి కాంతారావు అన్నారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచి రెండుసార్లు పోటీ చేసి గెలుపొంది దేశంలో గజ్వేల్ ప్రాంతానికి ఒక గుర్తింపు వచ్చిందంటే మాటలు కాదన్నారు. గర్వించదగ్గ అభివృద్ధిని గజ్వేల్ ప్రజలు చూస్తున్నారన్నారు. గజ్వేల్ వెజ్ నాన్వెజ్ మార్కెట్ చిరు వ్యాపారుల కోసం ఈ స్థాయిలో నిర్మించి వారి ఆర్థిక సామాజిక అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. మహతి ఆడిటోరియం చూస్తుంటే రవీంద్ర భారతి గుర్తుకొస్తుందన్నారు. కొండపోచమ్మ జలాశయం, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ ప్రాజెక్టు కూడా అద్భుతంగా ఉన్నాయన్నారు. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలు పోటీపడి అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నాయన్నారు. కాంతారావును ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిల్ సభ్యులు అత్తిలి శ్రీనివాస్, బొగ్గుల చందు, రహీముద్దీన్, అల్వాల బాలేష్, కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, షరీఫా ఉమర్, బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు వినయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారమందించాలి




నవతెలంగాణ-బెజ్జంకి

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం అందించాలని యువజన కాంగ్రెస్ ఆర్టీఐ జిల్లా చైర్మన్ శానగొండ శ్రావణ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి మండల కాంగ్రెస్ శ్రేణులు వినతి పత్రం అందజేశారు. పంటల నష్టపోయిన రైతుల వివరాల నమోదులో వ్యవసాయశాఖాధికారులు పారదర్శకంగా వ్యవహరించి వివరాలను అయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి సూచించారు. నాయకులు రాజేందర్, డీవీ రావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతో మానసిక ప్రశాంతత

- టీటీడీ బోర్డ్ సభ్యుడు మురశెట్టి రాములు

నవతెలంగాణ-బెజ్జంకి



ఆధ్యాత్మతో మానసిక ప్రశాంతత లబిస్తుందని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలు అలవర్చుకోవాలని టీటీడీ బోర్డ్ సభ్యుడు మురశెట్టి రాములు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయాన్ని మురశెట్టి రాములు సందర్శించగా ఆలయ పాలకవర్గం కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. పాలకవర్గం సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం బేగంపేట గ్రామంలోని ఆనంద్ మఠం, శివాలయాన్ని సందర్శించి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సర్పంచ్ సంజీవ రెడ్డి, ఆలయ చైర్మన్ బండారి రాములు, బీఆర్ఎస్ చేరికల కమిటి చైర్మన్ శ్రీనివాస్ గుప్తా,నాయకులు గుభిరే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.